

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 91 | ది.6-6-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## దక్షిణకోస్తా రైల్వే జీఎంగా సందీప్ మాధుర్



**అమరావతి,జూన్ 5 (వార్తాప్రభ) :** విశాఖ కేంద్రంగా ఏర్పాటు చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు జీఎంగా సందీప్ మాధుర్‌ను రైల్వే బోర్డు నియమించింది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం సందీప్ మాధుర్ ఢిల్లీ రైల్వే సిగ్నల్ ఆధునికీకరణ ప్రాజెక్టు సారథిగా వ్యవహరిస్తున్నారు. విశాఖ రైల్వేజోన్‌పై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వచ్చేలా చూస్తామని విశాఖ ఎంపీ భరత్ తెలిపారు. వాల్తేర్ డివిజన్‌తో విశాఖ రైల్వే జోన్ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే జోన్ పనులు వేగవంతమయ్యేందుకు ఇది కీలక చర్య అని పేర్కొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- చెట్లు పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా?
- ఏపీలో 2029 నాటికి 37 శాతం, 2047కి 50 శాతం గ్రీన్ కవర్ లక్ష్యం
- సీడ్ రాఖీతో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అటవీ, పర్యావరణ శాఖ సలహాదారుగా ఆంధ్రా ఫారెస్ట్ మ్యాన్ అంకారావును నియమించిన సీఎం
- ఒక్క రోజులో కోటి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం

**రాజధాని గ్రామం అనంతవరంలో ఏడీసీ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటిన ముఖ్యమంత్రి**







**అమరావతి,జూన్ 5 (వార్తాప్రభ) :** 'పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యత కావాలి. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. చెట్లను పెంచని వారు స్వచ్ఛమైన గాలిని ఆశించడం సమంజసమా? పర్యావరణాన్ని కాపాడటంలో దేశానికే ఆదర్శంగా ఏపీని తీర్చిదిద్దుతాం' అని ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తుళ్లూరు మండలం అనంతవరంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏడీసీఎల్ పార్కులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొక్కలు నాటారు. సభా వేదిక వద్ద పర్యావరణ పరిరక్షణ నిమిత్తం కాలుష్య మండలి ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం చంద్రబాబు పరిశీలించారు.

**2047 నాటికి 50 శాతం పచ్చదనం..** 'ఒక్కరోజే కోటి చెట్లను నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్నిస్తోంది. వచ్చే పర్యావరణ దినోత్సవం నాటికి రాష్ట్రంలో 5.58 కోట్ల మొక్కలు పెంచాలని సంకల్పించాం. రాష్ట్రంలో 37,421 చదరపు కిలోమీటర్ల పరిధిలో అడవులున్నాయి. రాష్ట్ర విస్తీర్ణంలో ఇది 23 శాతం. అటవీయేతర ప్రాంతంలోని పచ్చదనంతో కలిపి రాష్ట్రంలో 30.05 శాతం పచ్చదనముంది. దీన్ని 2047 నాటికి 50 శాతానికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నాం. పచ్చదనంలో మనం దేశానికే ఆదర్శంగా నిలవాలి. గత పాలకులు ఫొటోల కోసమే చెట్లు నాటేవారు. ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ ప్రపంచానికి సవాల్ విసురుతోంది. వర్షాలు కురవడం తగ్గిపోయింది. భూగర్భ జలాలు ఇంకిపోతున్నాయి. సాగు ప్రమాదంలో పడుతోంది. ఫ్లోరైడ్ పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రమాదం నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలి.

**నా మనసుకు దగ్గరగా పర్యావరణ శాఖ..** 'గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో వస్తున్నాడంటే కింద రోడ్ల పక్కనున్న చెట్లు నరికేసేవారు. మేం పర్యటనలకు వస్తుంటే ఎక్కడైనా చెట్లు నరుకుతున్నారా? చెట్లు పెంచడం మన బాధ్యత... నరకడం దుర్మార్గం. కొన్ని దేశాల్లో చెట్లు నరికితే జైళ్లలో పెడతారు. ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు నరక్కూడదు. వనజీవి రామయ్య నా దగ్గరకు ఎప్పుడు వచ్చినా మొక్క తెచ్చేవారు. ఆయన జీవితమంతా ఊరూరా తిరిగి మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించారు. ఆయన మనందరికీ స్ఫూర్తి. నా చిన్నతనంలో మా గ్రామంలో కేశవ నాయుడు అనే సామాజిక కార్యకర్త కూడా అడవులు నరక్కుండా తీసుకున్న చర్యలు నాలో స్ఫూర్తి నింపాయి. అలాగే నా మనసుకు దగ్గరైన పర్యావరణ శాఖను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించడం సంతోషాన్నిస్తోంది.

**'సీడ్ రాఖీ'తో ఆడబిడ్డలు పర్యావరణానికి దోహద పడాలి..** ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం. ప్రకృతిని నాశనం చేస్తోంది. పశువులు ప్లాస్టిక్ తింటే.. వాటి పాలు మనం తాగుతున్నాం. కుళ్లిన చికెన్‌ను చేపలకు మేతగా వేస్తున్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా... స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. గుంటూరు, విశాఖలో చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వం దీనిపైన నిర్లక్ష్యంగా వ్యవహరించింది. పట్టణాల్లో 90 శాతం పొడి చెత్తను ఎనర్జీకి ఉపయోగిస్తాం. గ్రామీణ ప్రాంతాల్లో వేస్ట్ కంపోస్టు కేంద్రాలు నెలకొల్పాం. రీ సైక్లింగ్ కింద ఇప్పటికే 87 మున్సిపాలిటీల్లో 157 రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ సెంటర్లు ఏర్పాటు చేశాం. ఈ ఏడాది అక్టోబర్ 2 నాటికి 17 కార్పొరేషన్లు, వచ్చే ఏడాది జూన్ 5 నాటికి మొత్తం రాష్ట్రాన్ని'సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ రహితంగా మార్చుతాం. 175 నియోజకవర్గాల్లోనూ నగర వనాలు ఏర్పాటు చేస్తాం. మీ అన్నదమ్ముల నక్షత్రాలకు చెందిన మొక్కల విత్తనాలతో తయారుచేసిన సీడ్ రాఖీలను ఆడబిడ్డలంతా కట్టాలి.

**సుందర నగరంగా అమరావతి..** టీడీపీ, జనసేన, బీజేపీ ఏపీలో చరిత్ర సృష్టించి నిన్నటికి ఏడాది పూర్తయింది. విధ్వంసం నుంచి రాష్ట్ర పునర్నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నాం. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ముందుకు వెళుతున్నాం. అమరావతి రాజధాని భవిష్యత్ తరాలకు దిక్సూచిగా మారుతుంది. దేవతల రాజధానిలో మనం ఉంటడం అదృష్టం. సుందర నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం. మియావాకీ తరహా గార్డెన్లు సహా అనేక దేశాల గార్డెన్లు అమరావతిలో పెంచుతాం. ఒకప్పుడు కరెంటు లేని స్థితి నుంచి... ఇప్పుడు మీ ఇంటి పైనుంచి కరెంటు ఉత్పత్తి చేసే స్థాయికి చేరుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు సోలార్ ప్యానెళ్లు ఉచితంగా అమరుస్తాం. గ్రీన్ ఎనర్జీలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం.

# తెలంగాణలో హ్యుందాయ్ భారీ పెట్టుబడి

- రాష్ట్రంలో 675 ఎకరాల్లో రూ.8,528 కోట్లతో ప్రాజెక్టు
- సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు
- ఈ నెలలోనే రాష్ట్రానికి కంపెనీ ప్రతినిధుల రాక




**హైదరాబాద్,జూన్ 5 (వార్తాప్రభ) :** దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం 'హ్యుందాయ్ మోటార్ కంపెనీ'.. దాని భారతీయ విభాగమైన 'హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ (హెచ్‌ఎంఐఈ) ప్రైవేట్ లిమిటెడ్' ద్వారా తెలంగాణలో కార్ల మెగా టెస్ట్ సెంటర్‌ను స్థాపించనుంది. ఇందులో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతోపాటు.. అత్యాధునిక కార్ల తయారీ సౌకర్యం(విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. జహీరాబాద్‌లోని నిమ్జ్‌లో 675 ఎకరాల్లో సుమారు రూ.8,528 కోట్ల భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఇక్కడ తొలుత 'గ్లోబల్ ఇన్నోవేషన్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్(ఆర్ అండ్ డీ) సెంటర్'ను మాత్రమే స్థాపించాలని హ్యుందాయ్ మోటార్స్ భావించినా తాజాగా నిమ్జ్‌లో టెస్టింగ్ కార్ల తయారీ పరిశ్రమను కూడా ప్రారంభించాలని నిర్ణయించుకున్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. దీని ద్వారా సుమారు 4,200 మంది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. కంపెనీ ప్రతినిధులు ఈనెలలోనే రాష్ట్రానికి రానున్నట్లు పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. ఆ సందర్భంగానే ప్రభుత్వంతో కలిసి తమ కంపెనీ తెలంగాణలో ప్రారంభించనున్న ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలుస్తోంది. అలాగే హైదరాబాద్‌లో ఇప్పటికే ఉన్న ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆధునికీకరణ, విస్తరణ ద్వారా హెచ్‌ఎంఐఈ.. భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరింత మందికి ఉపాధిని కల్పించనుంది.

**ముఖ్యమంత్రి చొరవతో..** రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహా ఉన్నతాధికారుల బృందం గత ఏడాది ఆగస్టులో దక్షిణ కొరియాలో పర్యటించింది. ఆ సందర్భంగా సియోల్‌లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ అధికారులతో సమావేశమయ్యారు. గతంలోనే నిమ్జ్‌లో సుమారు రూ.3వేల కోట్ల పెట్టుబడులకు హ్యుందాయ్ ముందుకు రాగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో మరో రూ.5,528 కోట్ల పెట్టుబడులను పెట్టడానికి ఆ సంస్థ ప్రతినిధులు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పెట్టుబడుల ప్రచార మంత్రివర్గ ఉపసంఘం ఇటీవల సమావేశమై.. కంపెనీ స్థాపనకు అనుకూలంగా పచ్చజెండా ఊపింది. ఈ పరిశ్రమలో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్, పైలట్ టెస్ట్ ట్రాక్, ప్రొటోటైపింగ్ సిస్టమ్‌లు ఉంటాయి.

# స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం... ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం..

- రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్



**తిరుపతి,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ మరియు వన మహోత్సవం-2025 లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తిరుపతి ముత్యాలరెడ్డి పల్లి సర్కిల్ వద్ద చెట్లను నాటే కార్యక్రమం రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగేద్దాం" ప్లాస్టిక్ పెను భూతాన్ని తరి మేద్దాం , ప్రతి ఒక్కరం మొక్కలు నాటుదాం, ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగపరుస్తానని అని అన్నారు . ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడతానని,పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తూ, ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు పలుకుతానని, చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ ఒక్కసారి ఉపయోగించి పడవేసే ప్లాస్టిక్ నియంత్రణలో భాగస్వామినవుతానని ఆయన తెలిపారు. జీవన క్షయం చెందే ప్రత్యామ్నాయ వస్తువులు గురించి అవగాహన పెంచుతానని... వనాలను నరకనని, నరకనివ్వనని. విరివిగా మొక్కలు నాటుతానని... మన ఊరూరా. వాడవాడ. ఇంటా బయటా, అన్ని చోటా... మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి..." స్వచ్ఛ హరితాంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుపతి నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చినబాబు , డివిజన్ అధ్యక్షులు మధు , తేజస్విని బాబు, నాగేంద్ర బాబు,కొండారెడ్డి,ఆమదాల తులసీదాస్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం..

- ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం
- కన్నతల్లి లాంటి పుడమితల్లిని కాపాడుకుందాం- ప్రకృతిని ప్రేమిద్దాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్



**రామచంద్రపురం, జూన్ 5 (వార్తాప్రభ) :** మానవుని మనుగడకు చెట్లే ఆధారమని, పర్యావరణ పరిరక్షణకు పెను ప్రమాదంగా మారిన ప్లాస్టిక్ ను నియంత్రించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలంలోని ఆదివారపుపేట గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వన సంరక్షణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఒక్కరోజే రికార్డు స్థాయిలో కోటి మొక్కలు నాటనున్నాట్టు తెలిపారు. వనమహోత్సవంలో ప్రతిఒక్కరం భాగస్వాములమై మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందాం అని పిలుపు నిచ్చారు. మరల్ని భరిస్తున్న దరిత్రికి మొక్కలను నాటడమే మనమిచ్చే బహుమతి అని అన్నారు. చెట్లను కాపాడి వాటిని పరిరక్షిస్తామంటూ అధికారులతో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎం వి వి ప్రసాద్ లు మాట్లాడుతూ మొక్కల పెంపకం, వన సంరక్షణ ఒక్కరోజు కార్యక్రమం కాదని ప్రతినిత్యం చేయాల్సిన కార్యక్రమం అన్నారు. అడవులను పరిరక్షించుకుంటే అదే మన ప్రాణానికి జీవనాధారం ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ లు జి ఈశ్వరరావు, డి ఎస్ ఎన్ మూర్తి, ఎఫ్ ఎస్ ఓ నాగ సత్యనారాయణ, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు యోగేంద్ర, దుర్గాప్రసాద్, ఎంపీడీవో పద్మజ్యోతి, ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ, పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఆలయ నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు విరాళంగా ఇచ్చిన వడ్డేపల్లి



**కూకట్‌పల్లి, జూన్ 5 (వార్తాప్రభ) :** మూసాపేట్ శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. గురువారం ఆలయ అర్చకులు, ఒగ్గుడోలు గురువులు వేద మంత్రోచ్ఛారణలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించారు అమ్మవారు వారిని వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆలయ అభివృద్ధిలో వారి సహకారం ఎల్లప్పుడూ కమిటీ సభ్యులకు ఉండాలని రాజేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు,భక్తుల ఉత్సాహం, సభ్యుల సహకారంతో మహోత్సవం విజయవంతంగా ముగిసింది.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి

- సి ఆర్. ప్రెస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపి విజ్ఞప్తి చేసిన ఏ.పీ.ఎం.పీ.ఏ.



**విజయవాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** ఏపీ సి.రాఘవాచారి ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ గురువారం ఉదయం విజయవాడ నగరంలోని సిద్ధార్థ అకాడమీ సమీపంలో ఉన్న సీఆర్ ప్రెస్ అకాడమీ లో సీఆర్ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏ.పీ.ఎం.పీ.ఏ. నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి ఈశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల స్పందిస్తూ వారి సంక్షేమానికి నూతన సి.అర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కృషి చేయాలని కోరారు. గత కొంతకాలంగా జర్నలిస్టు సంక్షేమ పథకాలు ఆగిపోయి ఉన్నాయని వాటి పునరుద్ధరణకు తక్షణం ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్కింగ్ మీడియా ప్రతినిధులు అందరికీ అక్రిడిటేషన్ సకాలంలో అందే విధంగా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు యేమినేని వెంకట రమణ, రాష్ట్ర కోశాధికారి మత్తి శ్రీకాంత్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పసుపులేటి చైతన్య,విజయవాడ సిటీ అధ్యక్షుడు తాళ్లూరి అనిల్ కుమార్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు విజయ్ బాబు, మీడియా ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ నగర నాయకులు "అంతరాత్మ" గుర్రం శ్రీనివాస్ రావు, నాగోతి శ్రీనివాసరావు,రాజా, ప్రశాంత్, (ఎన్.ఎస్.అర్.),ఆర్ కోటేశ్వరరావు, సుంకర సందీప్, యరజర్ల నాగరాజు, హరి ప్రసాద్ రెడ్డి పోతిన బాలాజీ, లంక చరణ్, వాంద్రసి బంగార్రాజు, సాయి, ఆనంద్, పొట్నూరి శివ,చిలి వేలు సురేంద్ర బాబు, నాగోతి శ్రీనివాసరావు, వై వి ఎస్ భరత్ రావు,కొల్లి దుర్గారావు, మౌళి, పిల్ల ఆనంద్, టి. పనింద్ర తదితర నాయకులు పాల్గొని ఎస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.


## శ్రీ కో -ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ నెం. సి -911

12-1-41,జవహర్ వీధి, కాకినాడ. ఫోన్ 0884 - 2367272

### మహా జన సభ మీటింగ్ నోటీస్

28-06-2025 శనివారం మధ్యాహ్నం 3గంటలకు శ్రీ బ్యాంకు మహాజన సభ కాకినాడ శ్రీ బ్యాంకు బిల్డింగ్ నందు ఈ దిగువ విషయములు చర్చించి తీర్మానించుటకు గాను సమావేశము జరుపుటకు నిర్ణయించడమైనది కావున గౌరవ సభ్యులు అందరూ ఈ మహాజన సభ కు హాజరు కావలసినది గా కోరడమైనది

### చర్చనీయాంశములు

1. 2024-2025 సంవత్సరమునకు వార్షిక నివేదిక సమర్పణ
2. 2024-2025 సంవత్సరమునకు ఆడిట్ రిపోర్ట్ అమోదించుట
3. 2024-2025 సంవత్సరమునకు సంబందించిన లాభములు కేటాయించుట
4. చైర్మన్ గారి చే ప్రవేశ పెట్టబడే ఇతర విషయములు మరియు పాలక వర్గ సభ్యుల అనుమతితో
5. 2025-2026 సంవత్సరమునకు బడ్జెట్ ఆమోదం.

వై. ఎల్. చౌదరి, సి ఇ ఒ | సి. హెచ్.ఎస్. ఎస్. ఆర్. కె. చౌదరి, చైర్మన్

కాకినాడ - 06-06-2025



## PUBLICATIONS

I, **Mr. Anandarao Nagal,** residing at 3-11-80/3, Rachala Vari Veedhi, RecharlaPeta, Kakinada, East Godavari District, Andhra Pradesh, India, holding Indian Passport no: U0392628, hereby state that I have changed my name and shall henceforth be known as: **ANANDARAO NAGABATHULA** This change is made for personal reasons and will be used for all official and legal purposes henceforth. Any objections may be addressed to me. within 10 days of this publication

# పర్యావరణాన్ని రక్షిద్దాం..

**- నందమూరు లో మొక్కలు నాటిన కాగిత**



**పెడన,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కృష్ణాజిల్లా పెడన మండలం నందమూరు గ్రామంలో గురువారం నాడు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణం పచ్చగా ఉంటేనే మానవ మనుగడ సాగుతుందని అన్నారు. ప్రతి ఇంటిలోనూ మొక్కలు నాట వలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అర్జా వెంకట నగేష్ మండల టిడిపి అధ్యక్షుడు సెలపాటి వీరప్రసాద్ గ్రామ సర్పంచి పరసా నరసింహా రావు మాజీ సర్పంచ్ పరసా రాంబాబు నీటి సంఘం ప్రెసిడెంట్ నాగరాజు ఊసా జ్వాలాబాబు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చెట్లు నాటండి పర్యావరణాన్ని కాపాడండి



**తిరువూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** తిరువూరు ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో తన సిబ్బందితో కలిసి మొక్కలు నాటిన ఆర్డీవో మాధురి ఆమె సిబ్బందితో ప్రకటన ప్రతిజ్ఞ చేయించారు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షించి ప్రపంచ రక్షణ కొరకు నడుం బిగించాలి ఒక మొక్క నాటడం ద్వారా భావితరాల వారికి భవిష్యత్తు అందించిన వాళ్లం అవుతామని ఆమె తెలిపారు

# నిశ్చయ తాంబూలాల కార్యక్రమం నకు హాజరైన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** స్థానిక ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతుల జేష్ట కుమారుడు చిరంజీవి లలిత కుమార్ నిశ్చయ తాంబూలాల వేడుకకు తిరువూరు నియోజవర్గ వైసిపి పెద్దలందరూ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెళ్లి కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సిరి తల్లిదండ్రులు వీర కోటి సోభాలత దంపతులు పెళ్లి కుమారుని తల్లిదండ్రులతో పాటు వేదిక పైకి పెద్దలను సంయుక్తంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. తిరువూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ నల్లగట్ల స్వామి దాస్ సుధారాణి దంపతులు, తిరువూరు ఏఎంసీ మాజీ చైర్మన్ మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, శ్రీలక్ష్మి చెన్నకేశవరెడ్డి దంపతులు, తిరువూరు జడ్పిటిసి రామచంద్రారెడ్డి, ఏలూరు జిల్లా సీనియర్ వైసీపీ నాయకులు అల్లు రాఘవరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, డి దామోదర రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ కుటుంబరావు, ఇంజనీర్ మేడా శ్రీనివాసరావు, అపోలో వినోద్ కట్టా ప్రసాద్,జాన్ బాబు తదితరులు పాల్గొని తమ ఆశీస్సులు అందించారు.

# మొక్కలు నాటడం దైవకార్యం..

**- ఈవో జగన్మోహన్ శ్రీనివాస్**



**పిఠాపురం, జూన్ 5 (వార్తాప్రభ) :** మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం, దైవ కార్యంగానే భావించాలని, పదవ శక్తిపీఠం పిఠాపురం శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వరస్వామి దేవస్థానం ఈవో, సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేవస్థానం పరిసరాల్లో ఈవో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ,వన సంరక్షణ భగవంతుడు మెచ్చిన పని అని అన్నారు. ప్రతి మొక్కలోని జీవాన్ని భగవంతుని రూపంలో చూడాలన్నారు. దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవస్థానం పరిసరాల్లో మొక్కలు నాటడంతో పాటుగా,వాటి పరిరక్షణ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ వీరభద్రరావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన జనసేన నాయకులు



**పిఠాపురం,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని,పిఠాపురం మండలం గోకివాడ గ్రామ సచివాలయం వద్ద స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు,మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాయల పవన్, నామా రాంబాబు, సుందర శ్రీనివాస్,గరగ శేషబాబు, నామా వీరబాబు, నామా అశోక్, గరగ నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# అపోలో వైద్యుల అరుదైన శస్త్ర చికిత్స..

**- చేప ముల్లు గుండె వద్ద ఇరుక్కున్న మహిళ ప్రాణాన్ని కాపాడిన అపోలో వైద్యులు**




**కాకినాడ, జూన్ 5 (వార్తాప్రభ) :** గుండె వద్ద ఇరుక్కున్న చేపముల్లును అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించి ఒక మహిళ ప్రాణాన్ని అపోలో వైద్యులు కాపాడారు. సుమారు నాలుగు గంటలపాటు వైద్యులంతా శ్రమించి విజయవంతంగా పూర్తి చేశారు. అన్న వాహిక ద్వారా చొచ్చుకునివచ్చి గుండె పెద్ద నరంలో ఇరుక్కున్న చేప ముల్లును తీశారు.వైద్యులు వై శివరామకృష్ణ, పి నాగేశ్వరరావు, జి వంశీ చైతన్యలు మాట్లాడుతూ బిక్కవోలుకు చెందిన 54 ఏళ్ల జంపా మంగయ్యమ్మకి అన్నవాహిక ద్వారా గుండె వద్దకు చేపముల్లు చేరిందన్నారు. ఆమెకు వివిధ పరీక్షలు నిర్వహించి చేప ముల్లు గుండె దగ్గర చొచ్చుకుని ఉండడం గమనించామన్నారు.ఓపెన్ హార్ట్ సర్జరీ చేయకుండా, చాతీ ఎముకలకు నష్టం కలిగించకుండా సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించుకుని ఈమెకు గుండె వద్ద ఇరుక్కుని ఉన్న చేప ముల్లును తొడల దగ్గర నుంచి గొట్టం ద్వారా "ట్రేవర్ ప్రొసీడర్" అనే విధానంలో చికిత్స నిర్వహించి తొలగించామని చెప్పారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారని త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు శివరామకృష్ణ, నాగేశ్వరరావు, వంశీ చైతన్యలు తెలిపారు. శస్త్ర చికిత్స చేయించుకున్న మంగయ్యమ్మ కుమారుడు దీనికి సంబంధించిన కారణాలను వివరించారు. సుమారు పదిరోజుల క్రితం సెల్ ఫోన్లో మాట్లాడుతూ చేప కూరతో భోజనం చేసిందన్నారు. అప్పుడు గొంతులో చేప ముల్లు ఇరుక్కుంది అంటూ కడుపుబ్బర (గ్యాస్టిక్) సమస్యలు ఉన్నాయనుకొని స్థానిక వైద్యులను కలిసి చెప్పగా వారు మందులు రాశారన్నారు. అయినా ఎంతకీ తగ్గకపోవడంతో ఆ వైద్యులు కాకినాడ అపోలో ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు నిర్వహించాలని చెప్పడంతో తీసుకొచ్చామన్నారు. అపోలో ఆసుపత్రి వైద్యులు అన్ని పరీక్షలు నిర్వహించి చికిత్స చేస్తామని చెప్పగా తాము అంగీకరినట్లు మంగయ్యమ్మ కుమారుడు చెప్పారు. కష్ట సాధ్యమైన శస్త్ర చికిత్సను నిర్వహించి మహిళ ప్రాణాలు కాపాడిన వైద్యులను అపోలో ఆసుపత్రి సిఓఓ ఆర్ఆర్ రెడ్డి, సిబ్బంది అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్య వంతమైన జీవితం

**● జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి ● జీజీహెచ్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం**

**కాకినాడ, జూన్ 5 (వార్తాప్రభ) :** పర్యావరణ పరిరక్షణతోనే ఆరోగ్యవంతమైన జీవితం గడపగలమని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి అన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సారథ్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది,పారా మెడికల్ సిబ్బంది,ఉద్యోగులు చేపట్టారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమాజం అందిచగలమన్నారు..మన ప్రస్తుత చర్యలే రేపటి సమాజ ఆకృతి నిర్ణయిస్తాయి అంటూ సందేశాత్మకంగా పిలుపునిచ్చారు. ఒక మొక్క %-% ఒక శ్వాస అనే నినాదంతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు పాత్ర పోషించేందుకు ఆసుపత్రి సిబ్బంది కృషి చేయడం అభినందనీయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది,రోగులు కూడా మొక్కలు నాటడంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యత..** పచ్చదనమే ప్రాణవాయువు %-% భవిష్యత్తు తరానికి మన ప్రణామం అని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్



లు డాక్టర్ ఎమ్.పాండు రంగ విఠల్,డాక్టర్ శ్రీనివాసన్, అడ్మిన్ స్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్, సి. ఎస్. ఆర్. ఎమ్.వో డాక్టర్ ఎన్. రాజకుమారి,డిప్యూటీ సి ఎస్. ఆర్.ఎమ్.వో డాక్టర్ వి. వర ప్రసాద్, హాస్పిటల్ అడ్మిన్ స్ట్రేషన్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యమున,ఏ.ఆర్. ఎమ్.వో డాక్టర్ వై. లావణ్య, గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్. సంధ్యా రాణి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎన్ జివో ప్రధాన కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ,జీజీహెచ్ ఎంప్లాయిస్ జెఏసీ చైర్మన్ పాలపర్తి మూర్తి బాబు,నర్సింగ్ కాలేజ్ ప్యాకల్టీ గంగా భవాని, హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం సేవా మార్గానికి అత్యుత్తమం

**● అన్నదాన సేవ పూర్వజన్మ సుకృతం ● వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. ఢిల్లీ రావు**



**విజయవాడ,జూన్ 5 (వార్తాప్రభ) :** మానవ జీవితంలో భగవంతుని అనుగ్రహం పొందేందుకు ఎన్నో మార్గాలు ఉన్నప్పటికీ వాటిలో అన్నదానం,ధార్మిక కార్యక్రమాల నిర్వహణ ద్వారా భగవంతుని అనుగ్రహం పొందడం అత్యుత్తమ మార్గమని వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. తాడేపల్లి లోని విజయవాడ క్లబ్ రోడ్ లో గల ఆర్. ఎల్. గౌతమి రివర్ బ్రీజ్ అపార్ట్మెంట్ నివాసితుల ఎన్.ఎస్.వి. ప్రసాద్ నన్నపనేని, రేవతి నన్నపనేని దంపతులు, అక్షయితి, శ్రీహిత, నన్నపనేని కుటుంబ సభ్యుల సహకారంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిత్య అన్నదాన నిర్వహణ కోసం పంపుతున్న 10 టన్నుల కూరగాయల వాహనానికి గురువారం ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీరావు మాట్లాడుతూ హిందువులు భక్తిప్రపత్తులతో దర్శించుకునే ఆరాధ్య దైవం, కలియుగ వైకుంఠం ఏడుకొండలపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి సాయం చేసే అవకాశం సామాన్యులకు కూడా కల్పించడం ఎంతో ముదావహమన్నారు. సమాజంలో ఎంతోమంది తమ తమ ఆకాంక్షల మేరకు సమాజ సేవకు వారి పరిధి మేరకు అందిస్తున్న సేవల్లో అన్నదానానిదే అత్యున్నత స్థానమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అందిస్తున్న సేవలలో భాగస్వామ్యం కావడం లభించే అవకాశం అందరికీఉండదన్నారు. మనం చేసే మంచి కర్మలే తిరిగి మనకు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా స్ఫూర్తి పొంది మరింత ముందు దాతలు ధార్మిక కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు. తనకు ఉన్నదానిలో ఒకరికి ఇవ్వడం అనే సంకల్పం మనలో ఒక గొప్ప చైతన్యాన్ని నింపుతుందన్నారు. కూరగాయలను విరాళంగా అందించిన నన్నపనేని ప్రసాద్, రేవతి దంపతులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితం దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆలోచనల మేరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా స్వామి వారికి సేవ చేసుకునే అదృష్టం మాకుకలిగిందన్నారు. కార్యక్రమ నిర్వాహకులు మ-రడ నాగేంద్ర మాట్లాడుతూ ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని కీర్తిశేషులు మండవ కుటుంబరావు 2006లో ప్రారంభించారని గుర్తు చేశారు. రాష్ట్రంతో పాటు వేసి విదేశాలలోని స్వామివారి భక్తులు గత 18 సంవత్సరాలుగా తిరుమల తిరుపతి దేవస్థానానికి కూరగాయలను వితరణగా అందిస్తున్నారన్నారు. దేవదేవుడుని దర్శించుకునే ప్రతి భక్తునికి దాతలు వితరణ చేస్తున్న కూరగాయలతోనే అన్నదానం నిర్వహిస్తోందన్నారు. లక్షలాది మందికి ప్రతిరోజు ఆహారాన్ని అందించడం ఎంతో కష్టమైన సేవ అని పేర్కొన్నారు. జీవితంలో స్థిరపడిన ప్రతి ఒక్కరి విజయం వెనుక భగవంతుని కృప ఉంటుందన్నారు. మనం చేసే ప్రతి సత్కార్యము మనం నమ్మిన దైవశక్తి పిలుపు మేరకే నిర్వహించగలుగుతున్నామన్నారు. భగవంతుని అనుగ్రహంతో, దాతల సహకారంతో రానున్న రోజుల్లో మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే సూపరి పరిపాలన

**పెనుగంచిప్రోలు, జూన్ 5 (వార్తాప్రభ) :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగ్గయ్యపేట నియోజకవర్గం లోని పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ సెంటర్ లో కేక్ కట్ చేసి నినాదాలు ఇచ్చారు.కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సర కాల అవుతున్న శుభ సందర్భంగా జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని "వర్ధిల్లాలి కూటమి ప్రభుత్వ ఐక్యత" అని నినాదాలు చేసుకుంటూ కేక్ కటింగ్ చేసి బాణాసంచి పేలుస్తూ మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవస్థానం మాజీ చైర్మన్లు కాకాని శ్రీనివాసరావు, కర్ల వెంకటనారాయణ, మాజీ జెడ్ పీ టీ సి. గజ్జి కృష్ణ మూర్తి,నల్లపునేని కొండ, కాకాని జగ్గయ్య,




గూగులోత్తు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు తునికి పాటి శివ, బిజెపి నాయకురాలు కల్లూరి శ్రీవాణి, కూటమి కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది..

# కానూరు గ్రామంలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం..



**మచిలీపట్నం,జూన్ 5 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామ పంచాయతీలోని పెదకానూరు పాటిమీద స్కూల్ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతని ,కాలుష్యాన్ని తగ్గించే దిశగా అందరూ అడుగులు వేస్తూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి భూమిని కాపాడుకుంటూ మన భవిష్యత్తును మనమే రక్షించుకుందామని అన్నారు. అంతేకాకుండా మన ప్రతి పుట్టినరోజుకు ఒక కేక్ ను కట్ చేస్తాం, దానికి బదులుగా ఒక మొక్కను నాటుదామని అన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , గోపు వెంకరమణ, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, బోట్ల రాజేష్, గోకపై విజయ్, ఆముదాలపల్లి వెంకటేశ్వర రావు,మొక వెంకటేశ్వర రావు, సెక్రెటరీ వెంకటేశ్వర రావు , అంగన్వాడీ కార్యకర్తలు , బుక్ కీపర్లు, ఆముదాలపల్లి వెంకటేశ్వర రావు,మొక వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# 300 రూపాయలకే మెరువ మట్టి సరఫరా సూపర్ సెవెన్ పథకమే



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది అన్న విషయం సర్వత్రా తెలిసిందే . ఏపీ ప్రభుత్వం అర్హులైన పేదవాళ్లకు సొంత ఇంటి కలల సహకారం కొరకు ప్రతి మండలంలో వేలాది గృహాలు నిర్మించుకునేందుకు గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో రుణాలు అందించేందుకు జెట్ స్పీడ్ తో అడుగులు వేయడం జరుగుతుంది. ఇంటి నిర్మాణాలకు గతంలో తొలి విఘ్నం గా మేరువా మట్టి ఉండేది అయితే ఇంటి నిర్మాణాలకు మేరువా మట్టి ప్రతి గ్రామంలో అందే విధంగా ఉచిత ఇసుక పంపిణీ వలె శాఖ పరంగా చర్యలు తీసుకుంటే సూపర్ సెవెన్ పథకం అమలు చేసినట్లేనని పలువురు అనుకుంటున్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం




**తిరువూరు,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో చెట్లనురక్షిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం చెట్లను నాటుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీమతి.ఏ సింధూర గారి ఆధ్వర్యంలో కోర్టు భవనం నుండిన్యాయవాదులు కోర్టు సిబ్బంది కలిసి బోస్ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం జడ్జి గారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది చెట్లు నాటి వాటిని పెంచాలి ముఖ్యంగా పర్యావరణాన్ని పాడు చేసే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి ప్లాస్టిక్ వాడకం ద్వారా నదుల్లో సముద్రంలో అనేక జీవరాసులు మరణిస్తున్నాయి ప్రజలందరూ గుర్తుపెట్టుకోవాలి ప్లాస్టిక్ కవర్ ఒక్కసారే వాడతాము అదే క్లాత్ సంచులైతే ఎన్నిసార్లు అయినా ఉపయోగించుకోవచ్చు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలి మనము భరతమాత బిడ్డలమే కాదు తల్లి భూమాత బిడ్డలమని గుర్తు చేసుకుని భూమిని కాలుష్యం నుండి కాపాడి భావితరాలకు ఒక స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని పరిరక్షించండి

**- సీనియర్ సివిల్ జడ్జి ఎం బాబు**



**పిఠాపురం,జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా, స్థానిక కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి యం బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. గురువారం కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు న్యాయవాదులు కలిసి మొక్కలు నాటారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తదుపరి పర్యావరణం పరిరక్షించాలంటూ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛమైన ఆక్సిజన్ పొందాలంటే మనం నివసించే ప్రదేశం అంతా పచ్చని మొక్కలు నాటి పరిరక్షించడం ద్వారా స్వచ్ఛమైన గాలి పొందడం తద్వారా ఆరోగ్యకరంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం. విజయరామేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేరుగ రాజారావు, న్యాయవాదులు ఏ కే వై రెడ్డి ,ఎస్ ఎం అలీ, బత్తిన లక్ష్మణ దొర, డి కిరణ్, సత్యవాణి, రమేష్ బాబు , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన అధికారులు ప్రజాప్రతినిధులు



**విస్సన్నపేట,జూన్ 5 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నరాట్నాలు మండల తాసిల్దార్ కే లక్ష్మి కళ్యాణి, కూటమి సభ్యులు రెవెన్యూ సిబ్బంది పాలుపంచుకున్నారు.

# ఉపాధ్యాయులకు యోగ అసన, ప్రాణాయామం



**పెనుగంచిప్రోలు, జూన్ 5 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లో ఉపాధ్యాయులకు జెడ్.పీ. హెచ్. స్కూల్ బాలుర పాఠశాల లో రెండవ రోజు యోగాంధ్ర కార్యక్రమం లో భాగంగా శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమం లో యోగ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం గురించి వివరించమైనది. సౌజన్య ఉపాధ్యాయిని యోగ అసన, ప్రాణాయామం,ధ్యానం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి,తహశీల్దార్ శాంతి లక్ష్మి, ఎంపీడీఓ,జి శ్రీను,ఎం.ఈ.ఓ.డి.రవీందర్, పీడీ బాబు ప్రసాద్,సీ.ఆర్.పీ. లు జొన్నలగడ్డ చిన్న గోపాల రావు, బాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హోంగార్డు అనుమానస్పద మృతి..

# దర్యాప్తు చేస్తున్న బంటుమిల్లి పోలీసులు...



**కృత్తివెన్ను,జూన్ 5 (వార్తాప్రభ) :** బంటుమిల్లి మండలం స్థానిక నటరాజ్ థియేటర్ వెనుక లేళ్ళరవి బాబు (39)అనే వ్యక్తి సీలింగ్ ఫ్యాన్ కి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న పెడన సీఐ నాగేంద్రప్రసాద్ మరియు బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్లు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. మృతుని కి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు కలిదిండి మండలం భాస్కరరావుపేట నుండి కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రాక ఓఎన్జిసి లో హోం గార్డ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి వివరాలు సేకరిస్తున్నామని బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ తెలియజేశారు.

# ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం!!

● జేఈఈ అడ్వాన్స్డ్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత ● 20వేల రూపాయలు అందజేసిన కళాశాల చైర్మన్ ● నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించడమే లక్ష్యం ● మోక్షిత్ ప్రతిభకు పేదరికం ఎట్టి పరిస్థితుల్లో అడ్డు కాకూడదు ● చివరి శ్వాస వరకు ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా ● కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ అండ్ డైరెక్టర్ డాక్టర్ జమున రవికుమార్ నాగండ్ల. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి మోక్షిత్ 2835వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పైచదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అందజేశారు చైర్మన్, ప్రిన్సిపల్. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ జమున రవికుమార్ మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్డ్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పైచదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్డ్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ప్రకృతి ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ గురువారం తన మేడపై ఆయన ఇద్దరి మనుమరాలతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజు ప్రకృతిని కాపాడకపోతే భావితరాలకు మనం ద్రోహం చేసిన వారమయితామని ప్రకృతి భూమికి గొడుగు లాంటిదని అన్నారు. మానవ మనుగడకు రక్షణ కవచమని ఆయన తెలియజేశారు. మనం మన చుట్టూ ఉన్న చెరువులను కాపాడుకోకపోతే ఇంకెప్పుడు కాపాడుకోలేమని, ప్లాస్టిక్లు నివారించకపోతే ప్లాస్టిక్ మన దేశాన్ని కప్పివేస్తుందని శాస్త్రవేత్తలు డాక్టర్లు చెబుతూనే ఉన్నారని, ప్లాస్టిక్ వల్ల కనీవిని ఎరుగని క్యాన్సర్ మొదలగు రోగాలు వస్తున్నాయని హెచ్చరిస్తూనే ఉన్నారని తెలిపారు. అయినా అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కావున ఇకనైనా మానవులు మారాలని ప్లాస్టికు దూరంగా ఉండి, పర్యావరణం ను కాపాడాలని దీని విషయమై విద్యార్థులకు పాఠ్యాంశంలో ప్రకృతి పాఠంను చేర్చి వారి ఇంట్లో రెండు మొక్కలు, ఇంట్లో ఒక ఇంకుడు గుంత అనే అంశం పై రెండు మార్కులు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు.

## ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్ ఆధ్వర్యంలో విజయం సాధించిన క్రికెట్ జట్టు శ్రీ లక్ష్మి గణపతి పెయింట్స్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)** చుంచుపల్లి, రామవరం లో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్ మరియు మాయాబజార్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్లైజ్ బాల్ క్రికెట్ సన్ ప్రీమియర్ లీగ్స్ లో భాగంగా 7 జట్లు పోటా పోటీగా జరిగిన సమరం లో శ్రీ లక్ష్మి గణపతి పెయింట్స్ టీమ్ విజేత గా నిలిచింది. రన్నర్ గా డాక్టర్ బి ఎస్ రావు టైటాన్స్ సొంతం చేసుకుంది. ఈ యొక్క బహుమతి ని ఎన్ అండ్ ఆర్ ఫామ్ ల్యాండ్ రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఈ 12 రోజులు జరిగిన టోర్నమెంట్ చాలా హోరా హోరిగా గా జరిగాయని టోర్నమెంట్ ని చూడటానికి చాలా మంది పెద్దలు, చిన్న పిల్లలు, అధికారులు, డాక్టర్స్ రావడంతో చాలా సంతోషం గా వుంది అని చెప్పారు. ఈ టోర్నమెంట్ విజేతలకి, రన్నర్ లకి క్రికెట్ చూడటానికి వచ్చిన ప్రతి ఒక్కరికి మా వద్ద ప్లాట్ కొన్నవారికి ధర తగ్గిస్తామని చెప్పారు. శ్రీ లక్ష్మి గణపతి పెయింట్స్ కెప్టెన్ చల్లగుండ్ల నరేష్ కుమార్ మాట్లాడుతూ మా టీమ్ అందరు సహకరించి నాకు ఈ విజయాన్ని అందిచ్చారు. నన్ను నమ్మి నాకు ఫ్రాంచిజ్ ఇచ్చిన క్రాంతి మరియు శ్రీ లక్ష్మి గణపతి పెయింట్స్ వారికి ధన్యవాదములు తెలిపారు మేనేజమెంట్ గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ ప్రతి రోజు అందరు కష్టపడి ఈ టోర్నమెంట్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూశారని . మళ్ళీ జనవరి లో టోర్నమెంట్ ప్లాన్ చేస్తున్నామని ఇంకా ఎక్కువ టీమ్ రావాలని మైదానంలో మీ యొక్క ప్రతిభ చాటలని చెప్పారు.

## నేలకొండపల్లిలో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం, జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళలా చూస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు.

# ఎంపీ ఆర్ఆర్ఆర్ ఏడాది పాలనపై సంబరాలు

### ఆటో డ్రైవర్ లకు ఖాకీ చొక్కాల పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెం, ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఎన్నికై ఏడాది అయిన సందర్భంగా కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, జేవీఎస్ చౌదరి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న తదితరులు హాజరై కేక్ కట్ చేసి ఎంపీ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఎంపీ ఏడాది పాలన గురించి మాట్లాడుతు రామ సహాయం రఘు రాంరెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకి భరోసా కల్పిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్నారని, ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనునిత్యం తపిస్తూ కొత్తగూడెం విమానశ్రయం ఏర్పాటుపై కేంద్ర మంత్రిపై ఒత్తిడి తెచ్చి ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందంతో సర్వే జరిగేలా చేశారన్నారు. ఎప్పటి నుండో పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ పనులకు మోక్షం కలిగించడంతో పాటు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేశారని, ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఎంపీ ఆర్ఆర్ఆర్ రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తూ మరింత పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టెలికాం కమిటీ సభ్యులు కనకరాజు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఐఎన్టీయూసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, కాంగ్రెస్ నాయకులు సుందర్ లాల్ కోరి, ఆకుల సుధాకర్, జానీ, గొల్ల శీను, కే కే శ్రీను, సుందర్ రాజ్, మహిళ నేతలు జోగు రమాదేవి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షిస్తూ ముందుకు సాగితే ప్రకృతి మన భవిష్యత్తు తరాలకు అండగా ఉంటుంది

### కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ) :**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ అభిషేక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ నాటారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గాలి,నీరు ,నిప్పు, ఆకా శం,భూమి పంచభూతాలు,ప్రకృతిలో మనం బాధ్యతగా ఉంటే ప్రకృతి మనల్ని బాగా చూసుకుంటుంది. మనిషికి మాత్రమే సొంతం అనుకుంటే,మిగిలిన జీవరాసులకూ సమాన హక్కు




ఉన్న ప్రకృతిని మనిషి మాత్రమే వాడుకుంటే మనిషి మనుగడకే ప్రమాదం అవుతుందని,ప్రకృతిని ప్రేమిస్తూ,పర్యావరణాన్ని రక్షిస్తూ,ముందుకు సాగితే,ప్రకృతి మన భవిష్యత్ తరాలకు సాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు,ఉపాధ్యాయులురాజశేఖర్,శ్రీనివాస్, చంద్రశేఖర్, లత,రోజా, నాయకులు సయ్యద్ గౌస్,సంఘ, దేవేందర్,అమన్,బాలరాజు సాగర్,సందీప్ ముదిరాజ్,నవీన్ ముదిరాజ్,నర్సింహ గౌడ్,టోనీ,విజయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పోయి.. బి.ఆర్.ఎస్. ప్రభుత్వం రావాలి

● తిరుమల వెంకన్న స్వామిని కోరుకున్న.
● బి.ఆర్.ఎస్.నేత రవీంద్రర్ యాదవ్ వెల్లడి



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ)**:తిరుమల శ్రీవారిని శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. గురువారం వేకువ జామున వీఐపీ బ్రేక్ దర్శనంలో తిరుమల శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సీఎం రేవంత్ పాలన పై ప్రజలు ఆగ్రహంతో వున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రేవంత్ విఫలం అయ్యారు అని తెలిపారు. కెసిఆర్ పాలనలో రాష్ట్రము అభివృద్ధిలో పరుగులు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా కేటీఆర్ చేసి చూపించారని తెలిపారు. కేటీఆర్ కృషితో ఐటీకి కేరాఫ్ గా హైదరాబాద్ మారిందన్నారు. దాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యింది అన్నారు. రేవంత్ సర్కార్ అభివృద్ధి చేయడం మరిచి.. పర్సెంటేజ్ లపై పడ్డారు అని ఆరోపించారు. ప్రతి పనికి కమిషన్ పేరుతో వేదిస్తున్నారు అని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారు అని వెల్లడించారు. ప్రతి రంగాన్ని కుదెలు చేశారు అని విమర్శలు గుపించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం లో కాంగ్రెస్ సర్కార్ విఫలం అయ్యింది అన్నారు. రైతులను, పింఛన్ దారులను,బీసీ లతో పాటు సబ్బండ వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ వెంటనే రాష్ట్ర ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్ పోయి.. బీఆర్ఎస్ సర్కార్ రావాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని మొక్కుకున్నట్లు వెల్లడించారు. వచ్చే ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తుంది అని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# బయోడిగ్రేడబుల్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహిద్దాం!!

● సమిష్టి చర్యతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు స్వస్తి ● పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత ● సమాజ బాగు కోసం విరివిగా మొక్కలు నాటుదాం ● రామగుండం ఎన్టీపీసీ ఈడి చందన్ కుమార్ సమంత



**పెద్దపల్లి/ ఎన్టీపీసీ: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం ఎన్టీపీసీలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉద్యోగులు, అధికారులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రచారం చేసేందుకు మార్నింగ్ వాక్ నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత



మాట్లాడుతూ...... సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా బయోడిగ్రేడబుల్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడానికి పాల్గొనే వారందరికీ జనపనార సంచులను బహుమతిగా అందించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా పెంచాలని, ఇంటి పరిసరాల్లో పండ్లు,పూలు, నీడనిచ్చే మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రేఖా సమంతా, మహిళ సభ్యులు, సిఐఎస్ఎఫ్ జవానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఉపాధి కల్పనే ధ్యేయంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

### : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** దూలపల్లి లోని పారిశ్రామికవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన "సెవెన్ ఎలెవెన్ టెక్నాలజీస్" వర్క్ షాప్ ను గురువారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయమైన ఉత్పత్తుల ఉత్పత్తితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసినట్లయితే నిరుద్యోగ సమస్యను తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, యువజన అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు సాయి కిరణ్, సెవెన్ ఎలెవెన్ సంస్థ నిర్వాహకులు రాజేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత!!

● సమిష్టి కృషితో ప్లాస్టిక్ అరికట్టుదాం ● ""సింగిల్ యూజ్ ప్లాస్టిక్"కి స్వస్తి పలుకుదాం ● విరివిగా మొక్కలు నాటుదాం, సంరక్షిద్దాం ● సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్







**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)**పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జిఎం కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ..... సమిష్టి కృషితో ప్లాస్టిక్ అరికట్టుదాం అని అన్నారు. ""సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అయిన పాలిథిన్ కవర్స్, క్రషింగ్ వాటర్ బాటిల్స్ కి స్వస్తి పలుకుదాం అని తెలిపారు. విరివిగా మొక్కలు నాటుదాం, వాటిని సంరక్షిద్దాం అంటూ సూచనలు చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ స్వస్తి పలికే విధంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజు నాయక్ గొప్ప సేవకులు!!

● డబ్బుకు వెనకాడని మనసున్న నేత
● ఆడబిడ్డ పెళ్ళికి పదివేల రూపాయల సాయం విశేషం
● బామ్లా నాయక్ తండా ప్రజల కితాబు



**పెద్దపల్లి: జూన్ 5 (వార్తాప్రభ ప్రతినిధి)** మాజీ సర్పంచ్ రాజు నాయక్ గొప్ప సేవకులు అని బామ్లా నాయక్ తండా ప్రజల కితాబు ఇచ్చారు. ఈ మేరకు గురువారం అంజలి అనే యువతి వివాహానికి హాజరైన నాయక్ పదివేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఇది చూసిన ఆ గ్రామ ప్రజలు డబ్బుకు వెనకాడని మనసున్న నేత రాజు నాయక్ అని ప్రశంసించారు. గ్రామంలోని ఆడబిడ్డ పెళ్ళికి పదివేల రూపాయల సాయం గొప్ప విశేషం అని, గత ఏడు సంవత్సరాలుగా సుమారు 70 మందికి పైగా యువతుల వివాహాలకు ప్రతి ఒక్కరికి పదివేల ఆర్థిక సహాయం చేయడం వెలకట్టలేని మానవతా సేవ అని కొనియాడారు.

## మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

### : బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జూన్ 5 (వార్తాప్రభ) :** చింతల్ రొడా మేస్త్రి నగర్ లోని శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి శ్రీ వీరభద్ర స్వామి మందిరంలో జరుగుతున్న బోనాల పండుగ మహోత్సవానికి గురువారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, హైదరాబాద్ నగరంలోని మరే ప్రాంతంలో లేని విధంగా ఏకైక మీనాక్షి అమ్మవారి దేవాలయం ఉండడం, ఆ దేవాలయం తమ కుత్బుల్లాపూర్ లో ఉండటం తామర అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, బస్వ రాజు, ప్రభాకర్ గుప్తా, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ఆంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సాయి బాబా, సురేష్, జునైద్, ప్రసాద్, వాహీద్, ఆసిఫ్, గౌస్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, అంజి, మర స్వామి, కుమార్, సురేష్, స్వామరాజ్, నవీన్, ఆనంద్, మురుగేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జగన్ పొలిటికల్ క్లాసులు.. ఫలించేనా ..!

వైసీపీ అధినేత జగన్.. జగన్ పొలిటికల్ క్యాలెండర్.. ఎలా ఉంది? అంటే.. కేవలం తాడేపల్లికి పరిమితం కావడం.. నాయకులను దరికి పిలుచుకుని వారికి ఓ గంట క్లాసు పీకడం.. హోం వర్కులు.. ఇంపోజిషన్ పేరిట కొన్ని టాస్కులు ఇవ్వడం వదరకే ఆయన పరిమితం అవుతున్నారు. అయితే.. ఇది ఎంత వరకు వర్కువుట్ అవుతుందన్నది మాత్రం ఆయన అంచనా వేయలేక పోతున్నారు. పార్టీ కేడర్.. నాయకులు.. కూడా దీనిని హర్షిస్తున్నారా? అంటే.. పెద్ద ప్రశ్నగానే మిగులుతుంది.తాజాగా 'వెన్నుపోటు దినం' నిర్వహించారు. కర్నూలులో హిట్టు, మిగిలిన చోట ఫట్టు! అన్నట్టుగానే ఇది సాగింది. ఎక్కడా ఊపు.. రాలేదు. వచ్చిన వారు కూడా ఎక్కువగా సమయం ఇవ్వలేక పోయారు. పైగా.. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుప్పకూలిన తర్వాత.. సీనియర్లు అందరూ ఆరోగ్య భద్రతలో భాగంగా.. ఇంటి ముఖం పట్టారు. తద్వారా.. ఈ కార్యక్రమం హిట్ కంటే.. ఫట్ అంచునే చేరింది. పైగా.. ఏ పార్టీ అయినా.. నిరంతరం ప్రజల మధ్య ఉండాలి.ఈ విషయంలో వైసీపీ గత ఏడాది కాలంలో విఫలమైంది. కేవలం తాడేపల్లికి పరిమితం కావడం.. తన వారి ని పరామర్శించడం.. తాజాగా పోలీసుల చేతిలో దెబ్బలు తిన్న యువకుల కుటుంబాలను పరామర్శించ డం వరకే పరిమితం అయ్యారు. ఇది రాజకీయంగా జగన్ గ్రాఫ్‌ను మరింత మెలి తిప్పిందే కానీ.. ఎగబాకే లా అయితే.. చేయలేదు. ఈ నేపథ్యంలో ఇప్పుడు పొలిటికల్ క్లాసులకు సమయం లేదు. నేరుగా రంగంలోకి దిగాల్సిన అవసరం ఉందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు ఇప్పుడు కూడా ఇంటి దగ్గరే ఉంటానని చెబితే.. బెంగళూరుకే పరిమితం అవుతానని అంటే.. ఇక, జగన్‌ను కాపాడే నాథుడు ఎవరూ లేరు. ఏపీ విభజన తర్వాత.. జగన్ రెండు సార్లు ఓడితే.. వైసీపీ నాయకులు రోజూ ఓడుతున్నారన్న చర్చ కూడా తెరమీదికి వచ్చింది. నిర్దిష్టమైన విధానాలు.. పక్కా ప్రణాళికలు లోపించిన పార్టీలో ఇప్పటికే చాలా మంది నాయకులు దూరమయ్యారు. ఇక, మిగిలిన వారు కూడా అవకాశం లేక ఉన్నారన్న విషయాన్ని జగన్ గుర్తించాల్సిన గుర్తెరగాల్సిన అవసరం ఉందన్న వాదన వినిపిస్తోంది. సో.. ఇప్పటికి జరిగిన క్లాసులు చాలు.. ఇక, దూకుడు పెంచాల్సిందేనన్న చర్చ కూడా నాయకుల మధ్య కనిపిస్తోంది. వినిపిస్తోంది కూడా!.


## ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఇంటా ఒక మొక్క అవసరం.

**న్యాయమూర్తి జస్టిస్ అనిత**



**విజయవాడ, జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)** పర్యావరణ దినోత్సవం సందర్భంగా బెజవాడ కోర్టు కాంప్లెక్స్ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు జడ్జి జస్టిస్ అనిత మాట్లాడుతూ ఒక మొక్కనాటి, ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ప్రతి ఇంటా మొక్కలు నాటడం ఎంతో అవసరమని తెలిపారు. బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ కె బాషా మాట్లాడుతూ మొక్కలు లేనిదే జీవరాశి బ్రతకాలేదని మన ముందు తరాలవారికి మనం ఇచ్చే గొప్ప వరం ఈ మొక్కలు పరిశు భ్రమైన వాతావరణమే అని చెప్పారు, ప్రధాన కార్యదర్శి కె వి రంగారావు , వేముల హాజరయ్య గుప్తా , బెల్లంకొండ శేఖర్ బాబు తదితర అడ్వకేట్లు పాల్గొన్నారు.

## మాస్టారు అభిలాష



పనిచేస్తే ఓర్పుగా
ఫలితాలు మెండుగా
జనహితం కోరాలోయ్!
పరోపకారి తరువుగా
క్రమేణా ఎదగాలోయ్!
పుడమిలోన మొక్కగా
అనుదినం వెలగాలోయ్!
ప్రకాశించు చుక్కగా
ప్రగతి బాట నడవాలోయ్!

కష్టించే వ్యక్తిగా
దేశ పరిరక్షణకు
మారాలోయ్! శక్తిగా
అలసిపోయిన మదులకు
ఆదరించు మాటగా
నలిగిపోయిన మనుషులకు
ఉండాలోయ్! కోటగా

**గద్వాల సోమన్న**
,సెల్:9866414580

# మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం సంరక్షించుకోవాలి

***గద్దె రామ్మోహన్ తూర్పు నియోజకవర్గం***
***10,160 మొక్కలను మూడు నెలల వ్యవధిలో నగరం లో నాటబోతున్నాం***
***ధ్యానచంద్ర హెచ్ఎం, కమిషనర్, విజయవాడ నగర పాలక సంస్థ***








**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మనకు ఆక్సిజన్ అందించే చెట్లను మనం కాపాడుకోవాలని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో లయోలా కాలేజ్ రోడ్డు లో జరిగిన ప్రపంచ పర్యదిన పర్యావరణ దినోత్సవ వేడుకల్లో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా ఈ సంవత్సరం ప్రధాన అంశం "ప్లాస్టిక్ పెను భూతాన్ని తరిమేద్దాం". నగరాన్ని కాలుష్య నగరంగా ఉంచాలంటే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్లాస్టిక్లను డ్రైనేజీలో పార వేయకూడదని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మనకు ఆక్సిజన్ అందించే మొక్కలను మనం సంరక్షించుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణహితమైన వస్తువులైన గుడ్డ సంచులు, కర్ర బ్యాగులు, జ్యూట్ బ్యాగులు లాంటివి వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను సైడ్ డ్రైనేజీల్లో పారెస్తే అవి నగరంలో ఉన్న కాలువలను కలుషితం చేస్తున్నాయి కాబట్టి ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజీలో పారి వేయకూడదని ప్లాస్టిక్ని పూర్తిగా నిషేధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 27 కిలోమీటర్ల వరకు ఎవెన్యూ ప్లాంటేషన్ ఉందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా వీటిని పెంచి నగరంలో 10,160 మొక్కలను నాటి ఎవెన్యూ ప్లాంటేషన్ను 55 కిలోమీటర్ల వరకు పొడిగించబోతున్నామని తెలిపారు. మొక్కలను కేవలం నాటడమే కాకుండా వాటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా ప్రపంచ పర్యావరణాన్ని దినోత్సవాన్ని పురస్కరించుకొని వారి బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా ప్రతి ఒక్కరూ వాటిని సంరక్షించుకొని, నీరు పోసి, వాటి నుంచి వచ్చే ఆక్సిజన్ మనకు ఎంతగానో మేలు చేస్తుందని మనం విడిచే వాయువు కార్బన్డయాక్సైడ్ అవి పీల్చి కాలుష్యాన్ని తగ్గిస్తుందని తెలిపారు.నగర పరిధిలో ప్రతి నియోజకవర్గంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడమే కాకుండా "ఫ్యాబ్రిక్ ఇన్- ప్లాస్టిక్ అవుట్" స్టాల్స్ ని ఏర్పాటు చేశారని, శ్రీ కనకదుర్గమ్మ గుడి, పూల మార్కెట్, కాళేశ్వర రావు మార్కెట్, విఎంసి ప్రధాన కార్యాలయం, కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్, సాంబమూర్తి రోడ్ రైతు బజార్, పటమట రైతుబజార్ వద్ద ఈ స్టాల్స్ ని ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుండి ప్లాస్టిక్ ని సేకరించి వారికి పర్యావరణహితమైన సంచులను పంచుతున్నామని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో హెచ్ బి కాలనీ కరెంట్ ఆఫీస్, సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం చెరువు వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని వెంకటప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డాక్టర్ చంద్రశేఖర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడి) పి.వెంకట్ నారాయణ, జోనల్ కమిషనర్ కే షమీ, ఇంచార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, మెప్మా ఎ.ఎం.డి కే. ఎన్. వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి- మంత్రి కొల్లు రవీంద్ర.

**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంగినపూడి బీచ్ వద్ద మొక్కలు నాటిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ.**





**మచిలీపట్నం జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)**ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని ఉదయం మంగినపూడి బీచ్ వద్ద జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇతర అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అమ్మ కోసం ఒక మొక్క (ఏక్ పెడ్ మా కే నామ్) నినాదంతో మంత్రి తన మాతృమూర్తి కొల్లు సౌభాగ్యవతి, జిల్లా కలెక్టర్ వారి తల్లి కేజీ మంజులదేవి, జాయింట్ కలెక్టర్ వారి తల్లి వేదవతి శర్మ పేర్ల మీద వారు మొక్కలను నాటారు. అనంతరం మానవహారం నిర్మించి ఆకు పచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతానని.. అంటూ మంత్రి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అక్కడ నుండి మంగినపూడి బీచ్ ప్రవేశ ద్వారం వరకు నడుస్తూ మొక్కలను నాటుదాం.. ప్రకృతిని కాపాడుదాం అంటూ నినాదాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ పిలుపుమేరకు హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం మేరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మనిషి మొక్కలను నరికేస్తున్నాడని, దాని కారణంగా భూఉష్ణతాపం పెరిగిపోవడం, భూగర్భ జలాలు తరిగిపోవడం, తద్వారా ప్రకృతి సమతుల్యత దెబ్బ తినడంతో మానవ మనుగడకే అది ముప్పుగా మారిందన్నారు. అలాంటి విపత్కర పరిస్థితులను తప్పించడానికి, ప్రకృతిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఒక్కరు వారి తల్లుల పేరు మీద మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా తీర ప్రాంతంలో ఉన్న మడ అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో సముద్రపు ఉప్పెన తాకిడికి భూమి కోతకు గురికాకుండా రక్షణగా నిలబడి అవి మనలను కాపాడుతాయని, వాటిని నరకనివ్వకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి బాగుంటేనే మనిషి బాగుంటాడని, వాతావరణంలో జీవి మనుగడ సాగించడానికి, అభివృద్ధి చెందడానికి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతిని సమతుల్యం చేయడంలో ముఖ్య పాత్ర పోషించే చెట్లను విరివిగా పెంచవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కేవలం ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున మాత్రమే మొక్కలను నాటి మన బాధ్యతను విస్మరించకుండా, పర్యావరణవేత్తలు సుందర్లాల్ బహుగుణ, సాలుమరద తిమ్మక్క, వంగారి మాథాయ్ వంటి ప్రకృతి ప్రేమికులను స్ఫూర్తిగా తీసుకొని మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. జిల్లా తరఫున ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ శాఖ వసతి గృహాలతో పాటు ఖాళీ ప్రదేశాలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటేలా చర్యలు చేపట్టినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం వంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం ప్రకృతిని పరిరక్షించడంలో భాగమేనని, అదే క్రమంలో బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించటం కూడా దీనిలో ముఖ్య భాగమని అన్నారు. స్వచ్ఛమైన పర్యావరణాన్ని భావితరాలకు అందించేందుకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సత్యనారాయణ, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, అటవీ శాఖ అధికారిణి సునీత, బందరు డీఎస్పీ చప్పిడి రాజా, కూటమి నాయకులు బండి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, తహసిల్దార్ హరనాథ్, బ్రహ్మ కుమారీలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ,చెట్లు పెంపకం అందరి బాధ్యత

***49 వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్***



**విజయవాడ పశ్చిమ, జూన్ 5: (వార్తా ప్రభ ప్రతినిధి)** పర్యావరణాన్ని పరిరక్షించడం,దానికోసం చెట్లు పెంచడం ప్రజలందరి బాధ్యత అని 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక 49వ డివిజన్లోని తెలుగు బాప్టిస్ట్ చర్చి ఎదురుగా ఉన్న పార్కులో కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ చెట్లు పెంచడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. చెట్లు కార్బన్ డయాక్సైడ్ గ్రహించి ఆక్సిజన్ ను మనకు అందిస్తాయని కార్పొరేటర్ చెప్పారు . పర్యావరణ పరిరక్షణతో మానవజాతి మనుగడ ముడిపడి ఉందని కార్పొరేటర్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని , కాటన్ సంచులను వాడాలని, తాగిన ప్లాస్టిక్ మంచినీళ్ళ బాటిల్స్ రోడ్ల మీద పడవేయకుండా ప్రజలందరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర లో భాగంగా నార్త్ ఈస్ట్ స్టేట్స్ షిల్లాంగ్ డార్జిలింగ్ గ్యాంగ్ టక్ సందర్శించినప్పుడు ప్రజలు ఎవరు కూడా బాటిల్స్ రోడ్డు మీద పడవేయటం గాని ప్లాస్టిక్ వ్యర్థాల్ని రోడ్డు పక్కన సైడ్ డ్రైన్స్ లో వెయిటింగ్ గాని వేస్తే అక్కడ స్థానికలే ఫైన్సు వేసి ఆ రుసుమును కార్పొరేషన్ కి అప్పచెప్పేలా ఒక రూల్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు విజయవాడలో కూడా ఇలాంటి రూల్స్ తీసుకువచ్చి ప్రజలను భాగస్వాములు చేస్తే బాగుంటుందని కార్పొరేటర్ మాట్లాడుతూ చెప్పారు,స్పెషల్ ఆఫీసర్ కరుణాకర్ మాట్లాడుతూ చెట్లను పెంచడం వలన మానవాళికి ఎంతో మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని కోరారు. ప్రతి ఇంట్లోనూ ఒక చెట్టు ఉండేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 49 వ డివిజన్ సానిటరీ ఇన్స్పెక్టర్ కృష్ణ , సచివాలయ అడ్మిన్ విగ్నేష్, ఎడ్యుకేషన్ సెక్రెటరీ హరిబాబు, శ్రీనివాసు, శానిటేషన్ సెక్రటరీ శ్రీను నాయక్, రాహుల్, చిన్ని, హెల్త్ సెక్రటరీలు రత్నకుమారి, రమణ, భార్గవి, సునీత , ఎడ్యుకేషన్ సెక్రటరీలు భాస్కరరావు, నవీను, మేస్త్రీలు, ఆశ వర్కర్లు , పారిశుధ్య కార్మికులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని పరిరక్షిస్తామని స్థానికులతో కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ ప్రతిజ్ఞ చేయించారు.

## చిత్తలూరు పిహెచ్సిలో టి.బి పై అవగాహన



**చేజర్ల జూన్ 05 (వార్తాప్రభ)** మండలంలోని చిత్తలూరు పిహెచ్‌సిని అడిషనల్ డిఎంహెచ్ఓ ఎస్కే ఖాదర్ వలీ గురువారం సందర్శించారు.ఇంటింటా టిబి ముక్తభారత్ కార్యక్రమాన్ని ఆషా చేత సర్వే చేయించి టిబి ఉన్న వారిని గుర్తించి వారికి పరీక్షలు చేయించి ఆ కేసును త్వరగ గుర్తించి చికిత్స అంధించడం వలన తద్వార టిబి మరణాలను తగ్గించ వచ్చునని ఆయన తెలిపారు. ఇదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలియజేశారు.అనంతరం ల్యాబ్ రిజిస్టర్లు మరియు ఫార్మసీ రిజిస్టర్లు తనిఖీలు చేసారు.ఈ కార్యక్రమములో పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ఈ.నవీన్ కుమార్ రెడ్డి మరియు డాక్టర్ నరసింహారావు అలాగే సూపర్వైజర్స్ చిత్తలూరు ఆసుపత్రి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## బొట్ల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న దారపనేని



**కనిగిరి జూన్ 5 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగండ్లదిన్నె గ్రామ వాస్తవ్యులు బొట్ల కోటయ్య (తెల్లయ్య) శ్రీమతి వెంకటనారాయణమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు చిరంజీవి పవన్ కళ్యాణ్ యాదవ్, సీఎస్ పురం మండలం కొవిలంపాడు (మిట్టపాలెం) వాస్తవ్యులు ఎలిక వెంకటనారాయణ శ్రీమతి బాలమ్మ దంపతుల కనిష్ట పుత్రిక లక్ష్మీ సౌభాగ్యవతి నాగ పద్మ ల వివాహ వేడుకలు గురువారం ఉదయం 4 గంటలకు తిరగండ్లదిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ముత్యాల పందిరిలో వేదమంత్రాల మధ్య కొత్త జీవితంలో అడుగుపెడుతున్న వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, గోపి, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజు, శివరామయ్య, బ్రహ్మయ్య, శివశంకర్ ,మేకల బాల గంగయ్య, బొట్ల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మట్లె రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు,నుచ్చుపొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, గోసుల సురేంద్రబాబు (చంటి) నిజాముద్దీన్, బొట్ల వారి కుటుంబ సభ్యులు, మల్లె బోయిన వారి కుటుంబ సభ్యులు ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## 8న కొండపల్లిలో ఉచితంగా చేప మందు పంపిణీ

**ఇబ్రహీంపట్నం, జూన్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఉబ్బసం, దగ్గు, శ్వాసకోస వ్యాధిగ్రస్తులకు ఈనెల 8న మృగశిర కార్తె ప్రవేశం సందర్భంగా కొండపల్లి పట్టణంలోని ఆరు పంపుల సెంటర్ మునసబు గారి ఇంటి ఎదురుగా చేప మందును ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు హాజీ హాకీం మహమ్మద్ యూసఫ్ అలీ కుటుంబ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేప మందు కోసం వచ్చే వారు ప్రాణంతో ఉన్న బురదమట్ట చేప పిల్లను లేక కొరమేను చేప పిల్లలను తెచ్చుకోవాలని సూచించారు. వన మూలికలతో తయారు చేసిన ఔషధమును చేపకు పెట్టి దానిని రోగితో మింగించనున్నట్లు చెప్పారు. శాకాహారులకు అనుపానముతో ఈ మందును ఇస్తారని తెలిపారు. గత ఏడాది ఈ చేప మందును తీసుకున్నవారు ఈ ఏడాది కూడా తీసుకోవాలని కోరారు. ఉబ్బసంతో బాధపడే వారు మూడు సార్లు తప్పకుండా ఈ చేప మందును వాడాలన్నారు. ఈ అవకాశాన్ని ఉబ్బసం వ్యాధిగ్రస్తులు వినియోగించుకుని వ్యాధి నుంచి విముక్తి పొందాలని కోరారు.

## అభివృద్దే లక్ష్యంగా పనిచేయటం నెట్టం రఘురామ్ అలవాటు

**కె.డి.సి.సి కార్యాలయంలో నెట్టెంకు శు భాకంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్**



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏ పదవి చేపట్టినా ఆ పదవికే వన్నె తెచ్చే నాయకుడు, ఏ పనిలోనైనా అభివృద్ధి సాధించటమే లక్ష్యంగా పనిచేసే బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ అంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కొనియాడారు. బందరు రోడ్డులోని కె.డి.సి.సి.బి కార్యాలయంలో గురువారం కృష్ణ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ గా నెట్టెం రఘురామ్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ కె.డి.సి.సి.బి కార్యాలయంలో నెట్టెం రఘురామ్ ను కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. చైర్మన్ గా నెట్టెం నాయకత్వంలో కె.డి.సి.సి.బి మరింత వృద్ధిలోకి రావాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. నెట్టెంకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కూడా శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మసాని సుబ్బారావు,జంపాల సీతారామయ్యలతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

**ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ**
**దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం**
**నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా**




**కర్నూలు: జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)** భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ,ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ , అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

## మంత్రి పవన్ కళ్యాణ్ గురించి సిపిఐ నారాయణ వ్యాఖ్యలు అసంబద్ధంగా ఉన్నాయి..

**గాంధీ జయంతి రోజున చికెన్ లో ఇడ్లి తిన్నట్టుగా ఉన్నాయి**
**జనసేన పార్టీ సీనియర్ తిరుపతి అనూష**



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సీపీఐ నాయకులు నారాయణ సనాతన ధర్మం గురించి మాట్లాడుతూనే పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లను లింక్ చేయడం నారాయణ అవివేకానికి నిదర్శనంగా కనిపిస్తుందని సనాతన ధర్మం అంటే గాంధీ జయంతి రోజున చికెన్ లో ఇడ్లి తిన్నట్టు కాదని జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు తిరుపతి అనూష వ్యంగ్యంగా అన్నారు.నారాయణ గ ముందు సనాతన ధర్మం అంటే ఏమిటో తెలుసుకోవాలని ఆమె హితవు పలికారు.సనాతన ధర్మం అనేది హిందూ ఆచార వ్యవస్థ, జీవన పద్ధతులు, నైతిక విలువల సమాహారం.ఇది వ్యక్తిగత జీవితం, మానవ ధర్మం, కర్తవ్యం వంటి అంశాలపై దృష్టి పెడుతుందని ఆమె వివరించారు.అది వ్యక్తిగత వివాహాలపై తప్పుడు వ్యాఖ్యలకు మద్దతుగా ఉండదు.పెళ్లిళ్లను రాజకీయ విమర్శకు అడ్డంగా వాడడం తగదుపవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని లెవల్స్‌కు దిగజార్చి విమర్శించడం బాధాకరం. ఇది ప్రజాస్వామ్యానికి తగిన వ్యవహారం కాదన్నారు.వ్యక్తిగత జీవితానికి, సనాతన ధర్మానికి సంబంధం లేకుండా దుష్ప్రచారం చేయడం తగదని ఆమె అన్నారు.పవన్ కళ్యాణ్ జీవితం.. ప్రజలకు మార్గదర్శకంఆయన వ్యక్తిగతంగా ఎవరినీ మోసం చేయలేదు. నైతిక విలువలు పాటిస్తూ, ప్రజల కోసమే పనిచేస్తున్నారు.ఆయన నిజాయితీ, సిద్ధాంతాల పట్ల నిబద్ధత ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నది.ప్రతి అంశంలో మూడు పెళ్లిళ్లను దూషణకు ఉపయోగించడం అసహనం కలిగించే విషయం చికెన్ నారాయణ అని ఆయన్ని కొన్నాళ్ల సంబంధించినప్పుడు ఆనాడు నారాయణ కూడా బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేసిన విషయం మర్చి పోయారా అంటూ అనూష ఘాటుగా స్పందించారు.రాజకీయంగా ఎదగలేకపోతే వ్యక్తిగత జీవితాలపై దాడికి దిగడం మంచిది కాదు.అవసరమైతే మేము కూడా గట్టిగా, న్యాయపూర్వకంగా సమాధానం చెబుతాం.పవన్ కళ్యాణ్.. ప్రజల నాయకుడు, కార్పొరేట్ నాయకుడు కాదుఆయన ప్రజల్లోకి వెళ్లి వారి బాధలు తెలుసుకునే నాయకుడు. మీ (నారాయణ గారి) లాంటి వ్యక్తులు ప్రజలపై రాజకీయ లబ్ధి కోసం మాటల దాడి చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆమె ధ్వజమెత్తారు.సీపీఐ %-% సీపీఎం నాయకులపై పవన్ కళ్యాణ్ ఎప్పుడూ అసభ్యంగా మాట్లాడలేదుఆయన ఎప్పుడూ విధానాలను మాత్రమే విమర్శిస్తారు. వ్యక్తిగత దూషణలు చేయడం ఆయన విధానం కాదు.అది ఒక సంస్కారం, అది నాయకుడి స్థాయిని చూపిస్తుంది. నారాయణ నాయకుడు లాగా మాట్లాడాలని ఆమె గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మసులా బీచ్ ఫెస్టివల్ లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యాంటీ డ్రోన్ సిస్టం వాహనం.

**మచిలీపట్నం జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)**మన ఊరు పండుగ.. మనందరి పండగ నినాదంతో ఈనెల 6 నుండి 8 తేదీ వరకు మచిలీపట్నం మంగినపూడి సముద్ర తీరం వద్ద నిర్వహిస్తున్న మసులా బీచ్ ఫెస్ట్ -2025 లో ఒక విశిష్ట అతిథి వాహనం (యాంటీ డ్రోన్ సిస్టం) కొలువు తీరింది.. యాంటీ డ్రోన్ సిస్టంను పర్యాటకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు..యాంటీ డ్రోన్ సిస్టం పనితీరును తెలుసుకొని ఆశ్చర్య చకితులు అవుతున్నారు.. ఆపరేషన్ సింధూర్ విజయంలో మన మచిలీపట్నం పేరు సగర్వంగా నిలపటంలో బెల్ కంపెనీ తోడ్పాటు ఉందని తెలుసుకుని గర్వంగా ఫీల్ అవుతున్నారు..ఆపరేషన్ సింధూర్ లో భాగంగా యాంటీ డ్రోన్ సిస్టం మన దేశ సరిహద్దుల్లో మోహరింపజేశారు..ఈ యాంటి డ్రోన్ సిస్టం మన దేశ సైనికుల అమ్ములపొదిలో కీలక అస్త్రమై తన ప్రతాపాన్ని చూపాయి..

ఆపరేషన్ సింధూర్ దెబ్బకు పాకిస్తాన్ దేశం కకావికలమై మన దేశ సరిహద్దు లోని సైనిక స్థావరాలు, గ్రామాలు, జనవాసాలపై డ్రోన్లతో దాడులకు తెగబడుతున్న సమయంలో మన మచిలీపట్నం బెల్ రూపొందించిన యాంటీ డ్రోన్ సిస్టం వాటిని సమర్థవంతంగా నేల కూల్చటం తో మన సైనికులు పై చేయి సాధించటంలో తోడ్పాటు ను అందించాయి..ఈ యాంటీ డ్రోన్లు గురించి మరింత సమాచారం విపులంగా తెలుసుకున్నవారు ఔరా.. అని ఆశ్చర్య చకితులు అవుతున్నారు..మచిలీపట్నం, నిమ్మలూరు బెల్ యూనిట్లలో తయారైన యాంటీ డ్రోన్ సిస్టమ్స్ నూటికి నూరు శాతం సమర్థవంతంగా పనిచేసి తమ సత్తా చాటుకున్నాయి..యాంటీ డ్రోన్ సిస్టం రెండు రకాలుగా తన పనితీరును ప్రదర్శిస్తుంది. వాటిలో మొదటిది సాఫ్ట్ కిల్, రెండవది హార్డ్ కిల్.. సాఫ్ట్ కిల్ అంటే ప్రత్యర్థి దేశం ఉపయోగించిన డ్రోన్ల సిగ్నల్స్ ను అడ్డుకొని వాటంతటవే టార్గెట్ గుర్తించలేక కూలిపోయే విధంగాఘ



చేయటం.. మరొకటి హార్డుకిల్ అంటే హై బీమ్ లేజర్ కిరణాలను ఉపయోగించి ఫైరింగ్ చేసి శత్రుదేశం డ్రోన్లను కూల్చివేయటం జరుగుతుంది..మచిలీపట్నం బెల్ తయారుచేసిన యాంటీ డ్రోన్ సిస్టం లో ఉపయోగించిన పరికరాలు బెంగుళూరు, హైదరాబాదు, పూణే లలోని బెల్ యూనిట్ల నుండి తీసుకువచ్చి తుది రూపు ఇచ్చారు.. వాటి పనితీరును పలు దశల్లో పరీక్షించి నూటికి నూరు శాతం సమర్థత చూపే విధంగా సిద్ధం చేశారు.. తుది పరీక్షల అనంతరం 23 యాంటీ డ్రోన్ సిస్టం లను మచిలీపట్నం బెల్ కంపెనీ వారు సైనిక దళానికి అందజేశారు..వాటిని సైనికులు మన దేశ సరిహద్దుల్లో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.మచిలీపట్నం బెల్ యూనిట్లో వరల్డ్ క్లాస్ లెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ఉండగా.. నిమ్మలూరు బెల్ యూనిట్ లో యాంటి డ్రోన్ సిస్టం లు తయారు చేస్తున్నారు.. మచిలీపట్నం ఖ్యాతి దేశమంతా మార్మోగిపోవటంలో మన బెల్ కంపెనీ ఉద్యోగుల కృషి ఎంతో ఉందని అని పర్యాటకులు గొప్పగా ఫీలవుతున్నారు.

## ప్రతీ ఒక్కరు విరివిగా,బాధ్యత గా మొక్కలు నాటాలి

- **మాజీ ఎమ్మెల్సీ బి. జే. వై.ఎం.వైస్ ప్రెసిడెంట్ పీ వీ ఎన్ మాధవ్,**
- **పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని శాసన మండలి మాజీ సభ్యులు పీ. వీ .ఎన్ మాధవ్ ,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అన్నారు.పచ్చదనాన్ని మరింత పెంచేందుకు గురువారం నుంచి కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు, పిలుపునివ్వడంతో, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఇందులో భాగంగా వన్ టౌన్ లోని గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏపీ బీజేపీ బీ.జే.వై.ఎం వైస్ ప్రెసిడెంట్, మాజీ శాసన మండలి సభ్యులు పీ వీ ఎన్ మాధవ్,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ముఖ్యఅతిథిలు గా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వనమహోత్సవం పేరుతో పెద్ద ఎత్తున కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు .విద్యా సంస్థలు, ఆసుపత్రులు ,ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించడానికి స్వచ్ఛమైన వాతావరణం అందించడానికి ప్రతి పౌరుడు విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. అప్పుడే రాష్ట్రంలో పర్యావరణం మెరుగుపడుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , డీ.ఈ.ఓ వీ వీ సుబ్బారావు,గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ హెడ్ మాస్టర్ కందుల మల్లికార్జున రెడ్డి, గాంధీజీ మహిళా కళాశాల కమిటీ చైర్మన్ పిచ్చియ్య ఏ .ఎం. హెచ్. ఓ చంద్రశేఖర్ ,సూపర్ వైజర్ రమణ, ఏఈ శ్రీనివాసరావు, ఉపాధ్యులు కే శ్రీనివాసరావు, ఆచార్యులు ఎన్డీఏ కూటమి నేతలు రెడ్డిపల్లి రాజు, ప్రదీప్ రాజ్, సత్య సాయి ప్రసాద్, దొడ్ల రాజా తదితరులు పాల్గొన్నారు.

## కార్నర్ స్టోన్ ఓకేషనల్ జూనియర్ కాలేజ్‌కు "ప్రతిభా అవార్డు"

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా త్వరలో అవార్డు ప్రదానం**




**కైకలూరు జూన్ 5 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలంలోని విద్యారంగంలో గుర్తింపు పొందిన ప్రముఖ సంస్థ కార్నర్ స్టోన్ ఓకేషనల్ జూనియర్ కాలేజ్ రాష్ట్రస్థాయిలో ఘనత సాధించింది. విద్యా ప్రమాణాలు, శిక్షణా విధానాల్లో విశిష్టత ప్రదర్శించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతియేటా ప్రదానం చేసే "ప్రతిభా అవార్డు" ఈ సంవత్సరం ఈ కాలేజీకి లభించింది.ఈ అవార్డును త్వరలోనే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కార్యక్రమంలో కాలేజ్ ప్రతినిధులకు స్వయంగా అందించనున్నారు. కాలేజ్ నూతన పాఠ్యపద్ధతులు, విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణ, ప్రవేశ పరీక్షల శిక్షణలో తీసుకుంటున్న చొరవ ఈ గుర్తింపుకు దారి తీసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.కార్నర్ స్టోన్ కాలేజ్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ,ఈ అవార్డు మాకు ఎంతో గర్వకారణం. ఇది మా టీచింగ్ టీమ్ కృషికి నిదర్శనం. మేము విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పని చేస్తున్నాం. ఈ గుర్తింపు మా బాధ్యతను మరింత పెంచుతుంది."ప్రాంత విద్యార్థులకు ఉత్తమ వృత్తిపరమైన విద్యను అందిస్తున్న మా స్టాఫ్ ఇంచార్జి బాలాజీ, బిందు మాధవి, మేఘన, కుశు బూ రాజేశ్వరి, కార్నర్ స్టోన్ ఓకేషనల్ జూనియర్ కాలేజ్‌కు ఈ అవార్డు ఓ సాహిత్య గుర్తింపుగా నిలుస్తుంది. అని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్

**● అవినీతికి కేరాఫ్ అడ్రస్ జోగి ● చరిత్రలో నిలిచిపోయే గెలుపు వసంతది-అదే చరిత్రలో నిలిచిపోయే ఓటమి జోగిది ● పెడనలో జోగి చరిత్ర బహిరంగ చర్చకు సిద్ధమా ● చంద్రబాబు, వసంతలను విమర్శిస్తే సహించేది లేదు ● మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల ధ్వజం**

**ఇబ్రహీంపట్నం, జూన్ 5 (వార్తా ప్రభ ప్రతినిధి):** వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్మోహన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య విమర్శించారు. ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జగన్ కోసం పనిచేసిన సొంత చెల్లికి వెన్నుపోటు పొడిచాడని, తల్లిని పార్టీ పదవి నుంచి తొలగించాడని, బాబాయ్ కు గొడ్డలి వేటు వేశాడని ఆరోపించారు. కోడి కత్తి కేసులో దళితుడిని ఇబ్బందులు పెట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రాలో మాజీ మంత్రి జోగి రమేష్ అవినీతికి అడ్రస్ నిలిచారని ఆరోపించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేసిన వైసీపీకి 11 సీట్లకు పరిమితం చేశారని, అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి జోగి రమేష్ ను మైలవరం ప్రజలు తిరస్కరించారని చెప్పారు. పెడన నుంచి ఎందుకు పారిపోయి వచ్చాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వసంతకు మైలవరంలో 49 వేల మెజార్టీ లభించిందన్నారు. ఇంతకుముందు సీనియర్స్ కు ఎంత మెజార్టీ రాలేదన్నారు. మంత్రిగా పనిచేసిన జోగి పెడనలో కాకుండా పెనమలూరు లో పోటీ చేసి అత్యంత దారుణంగా ఓడిపోయారని, ఆయనకు వసంత పై పోటీ చేసే అర్హత లేదన్నారు. మాజీ మంత్రి జోగి ఇబ్రహీంపట్నం చేసింది శూన్యమని విమర్శించారు. దమ్ముంటే



పెడనలో చేసిన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. శాసనసభలో ఇంత అవినీతిపరుడ్ని ఎలా కన్నావని విజయమ్మను ప్రశ్నించిన జోగి అదే పార్టీలో పోటీ చేయటం సిగ్గుచేటు అన్నారు. తాను టిడిపిలో నిబద్ధతతో పని చేస్తున్నానని, జోగిలా జనసేనలోకి వెళ్లేందుకు ప్రయత్నించలేదన్నారు. అవసరాలకు ఊసరవెల్లిలా రంగులు, పార్టీలు మారారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే వసంత గురించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు

## మొక్కల నాటే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.ఆండ్రాజు శ్రీనివాసరావు.



**కలిదిండి జూన్ 5 (వార్తా ప్రభ)** ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాస్ రావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో" ప్రపంచ పర్యావరణ దినోత్సవ" సందర్భంగా అధికారులు కూటమి నాయకులు తో కలిసి పంచాయితీ. అంగన్వాడి స్కూల్. రైతు భరోసా కేంద్రాల ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం శ్రీనివాస రావు మాట్లాడుతూ సంతోషకరమైన మరియు ఆరోగ్యకరమైన జీవితానికి ప్రకృతి రక్షణ మరియు పర్యావరణ పరిరక్షణ అవసరమని అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు.అలాగే నేడు కాలుష్యము నిరంతరం పెరుగుతుందని కాలుష్యం వలన ప్రకృతికి ముప్పు వాటిలో ప్రమాదం ఉందని సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని దూరం పెట్టేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తిరుమాని పాండురంగారావు,ఒడుగు గణపతి.బళ్లా రాజు,తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, దున్నా సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి గంగా శంకర్,విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్,అంగన్వాడీ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు కు విశేష స్పందన

**నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో కొటికలపూడి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ**



**ఇబ్రహీంపట్నం,జూన్ 05(వార్తా ప్రభ ప్రతినిధి):**మండల పరిధిలోని కొటికలపూడి గ్రామంలో నిమ్రా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. గురువారం ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెడికల్ క్యాంపుకు స్థానికుల నుండి విశేష స్పందన లభించింది. వైస్ ఎంపీపీ బండి నాగమణి ఉచిత మెడికల్ క్యాంపును సందర్శించారు. గ్రామ సర్పంచ్ రెంటపల్లి నాగరాజు ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. గ్రామాలలో నివసించే సామాన్య ప్రజలకు సైతం ఆధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న నిమ్రా హాస్పిటల్ వారికి అభినందనలు తెలిపారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి అతి తక్కువ ఖర్చుతో నిమ్రా హాస్పిటల్లో వైద్యం అందజేస్తామని, ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని ఈ సందర్భంగా నిర్వాహకులు తెలిపారు.

## కన్నుల పండువగా సువర్చల సమేత ఆంజనేయ స్వామి వార్ల శాంతి కళ్యాణం

***ప్రత్యేక పూజలు నిర్వహించిన పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్***



**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని46 వ డివిజన్, భీమన వారి పేటలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర పంచముఖి ఆంజనేయస్వామి దేవస్థానం లో 4 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం మరియు సువర్చలా సమేత ఆంజనేయ స్వామి వార్ల శాంతి కళ్యాణం గురువారం వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజల నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.తమ్మిన సతీష్- వాణి దంపతులచే జరిగిన ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ వెన్నం రజనీ కుమార్, సెక్రటరీ చింతలపాటి నాగ పవన్ కుమార్ శర్మ, కోశాధికారి జాగు బాబూరావు, సుజనా మిత్ర కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్,దొడ్ల రాజా, కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నగర పాలక వార్డ్, సర్కిల్ స్థాయిలలో యోగాంధ్ర పోటీలు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**






**విజయవాడ పశ్చిమ జూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా వార్డ్, సర్కిల్ స్థాయి యోగా పోటీలు విజయవాడ నగరపాలక సంస్థ స్థాయిలో జరుగుతున్నాయి. వార్డ్ స్థాయి విజేతలు సర్కిల్ స్థాయికి, సర్కిల్ స్థాయి విజేతలు జిల్లాస్థాయికి, జిల్లాస్థాయి విజేతలు రాష్ట్రస్థాయికి అర్హత సాధిస్తారని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఆసనాల ప్రదర్శన (సూర్య నమస్కార్ ఛాలెంజ్, ప్రాణాయామం, మెడిటేషన్), ఆర్టిస్టిక్ యోగా (యోగా సాంగ్, యోగా పెయింటింగ్, యోగా స్కిట్, రోల్‌ప్లే), వైజ్ఞానికి యోగా (యోగా క్విజ్, యోగా పోస్టర్, యోగా స్లోగన్, యోగా ఎస్సే), యోగా షార్ట్‌ఫిల్మ్, యోగా ఫొటోగ్రఫీలో పోటీలు జరుగుతాయని, గ్రూప్ విభాగంలో సింక్రనైజ్డ్ గ్రూప్ యోగా, మిక్స్‌డ్ ఏజ్ గ్రూప్ యోగా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జూనియర్ గ్రూప్ (10-18 ఏళ్లు), యంగ్ గ్రూప్ (19-35 ఏళ్లు), సీనియర్ గ్రూప్ (35 ఏళ్లు, ఆపైన) కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని, వార్డు స్థాయి పోటీలు మే 26 నుంచి 30వ తేదీ వరకు జరిగాయని, ప్రస్తుతం సర్కిల్ స్థాయిలో యోగ పోటీలు, నిపుణులు, యోగ గురువులు న్యాయ నిర్ణీతగా, ఈ పోటీలను విజయవాడ నగర పాలక సంస్థ నిర్వహిస్తోందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న..

**నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,**



**కీసర, నాగారం, జూన్, 05:(వార్తా ప్రభ)**నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు ఏలూరు మల్లేష్ ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నాగారం మాజీ ఎంపీటీసీ పంగా ముత్యాలు, మాజీ కౌన్సిలర్ అన్నం రాజ్ సుమిత్ర సురేష్, బాల్ నరసింహ, సోమయ్య ఏలూరు మల్లేష్ కుటుంబ సభ్యులు, ఫణీంద్ర కుమార్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం ఉత్పత్తిలో రాష్ట్రం సత్తా

● 183.57 లక్షల టన్నుల ఉత్పత్తి ● దేశంలో అత్యధిక బియ్యం ఉత్పత్తి ● ప్రకృతి అనుకూలత, ప్రభుత్వ విధానాలే కారణం ● ఇతర పంటల దిగుబడి సైతం గతంతో పోలిస్తే పెరుగుదల







తెలంగాణ రాష్ట్రం ధాన్యం దిగుబడిలో అద్భుత ప్రగతిని సాధించింది. దేశ ప్రజల ఆకలి తీర్చే మహా కార్యంలో పెద్దన్న పాత్ర పోషించే రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. 2024-25లో దేశంలోనే అత్యధికంగా బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర అర్థ, గణాంక శాఖ తెలిపింది. కేవలం బియ్యం ఒకటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడులు సైతం పెరిగినట్లు వివరించింది. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ కూడా తెలంగాణ తర్వాతే నిలిచింది. వాతావరణ అనుకూలత, ప్రభుత్వ సానుకూల విధానాలతో తెలంగాణ ఈ ఘనతను సాధించింది.

**183.57లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి** : అత్యంత సవాళ్లతో కూడుకున్న రంగం వ్యవసాయం. దుక్కి దున్నడం మొదలు వాతావరణం అనుకూలించి పండిన పంట మార్కెట్‌కు చేరి గిట్టుబాటు ధర దక్కే వరకు సాగులో అడుగడుగునా సమస్యలే. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఈ సవాళ్లలో అనేకం అధిగమించింది. రికార్డు స్థాయి బియ్యం ఉత్పత్తితో దేశంలోనే ముందు వరుసలో నిలిచింది. రాష్ట్ర అర్థ, గణాంక శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. తెలంగాణ 2024-25లో 183.57లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేసింది. 2023-24లో అది 168.75లక్షల టన్నులు మాత్రమే. దేశంలోనే అత్యధిక బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని రాష్ట్ర ప్రభుత్వానికి అర్థ, గణాంక శాఖ తెలిపింది. తెలంగాణ తర్వాత వరుసగా ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ ఉన్నాయి. వాతావరణం అనుకూలించడం, ప్రభుత్వ సానుకూల విధానాలతో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయని ఈ శాఖ తాజాగా విడుదల చేసిన అంచనాల్లో వెల్లడించింది. బియ్యం ఒక్కటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడి సైతం అంతకు ముందుతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు వివరించింది.

**తెలంగాణ చరిత్రలోనే అత్యధికం** : తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరి పంట వేయడంతో దిగుబడులు వెల్లువెత్తాయి. ఉదాహరణకు గత యాసంగి సీజన్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 16లక్షల హెక్టార్లు కాగా, గత ఏడాది ఏకంగా 24.04లక్షల హెక్టార్లలో సాగయింది. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు 29లక్షల వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లు తీసుకున్నారు. వీటికి నిరంతరాయ ఉచిత కరెంటు సరఫరాతో రైతులు వరి సాగుకే మొగ్గుచూపారు. ఫలితంగా తెలంగాణ చరిత్రలోనే అత్యధికంగా 2025 మార్చి 20న 17,162 మెగావాట్ల కరెంటు డిమాండు నమోదైనట్లు విద్యుత్ పంపిణీ సంస్థలు తెలిపాయి. గత ఏడాది ఖరీఫ్, యాసంగిలో కలిపి మొత్తం 275లక్షల టన్నులకు పైగా ధాన్యం ఉత్పత్తి వచ్చింది. దీని నుంచి 183 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్లు నివేదిక తెలిపింది.

**అర్థ, గణాంక శాఖ వెల్లడి** : ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో సాగు, దిగుబడులపై పంటకోత ప్రయోగాల ద్వారా శాఖ అంచనాలు వేసి నాలుగు సార్లు నివేదిక పంపుతుంది. తాజాగా ముందస్తు అంచనాల నివేదికను పంపింది. దీని ప్రకారం తెలంగాణలో గత ఏడాది మొత్తం 224లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండినట్లు కేంద్రం ప్రకటించింది. బియ్యం, పప్పు, తృణధాన్యాల దిగుబడులను మాత్రమే కేంద్రం ఆహార ధాన్యాల కింద చూపుతుంది. వరి ధాన్యం దిగుబడులను పరిగణనలోకి తీసుకోదు. తృణ, చిరుధాన్యాలు కలిపి తెలంగాణలో 37.19లక్షల టన్నులు, కందులు 1.99లక్షల టన్నులు, శనగ 1.10లక్షల టన్నులు, మినుములు 43,570టన్నులు, పెసలు 24,170టన్నులు, నూనె గింజలు 5.50లక్షల టన్నులు పండినట్లు అర్థ, గణాంక శాఖ వెల్లడించింది.

**వ్యవసాయ దిగుబడులను పెంచుతున్న తెలంగాణ** : ఆహార ధాన్యాల ఉత్పత్తులు, ఉత్పాదకతలు ఆహార భద్రతకు అత్యంత కీలకం. అయితే బియ్యం దిగుబడిలో దేశంలోనే అగ్రగామిగా నిలవడం సహా, ఇతర పంటల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకోవడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశ ఆహార భద్రతకు అండగా నిలవనుంది. అయితే తెలంగాణ ఈ ప్రగతిని ఒక్క రోజులోనే సాధించలేదు. అడ్డంకులను క్రమక్రమంగా అధిగమిస్తూ పంట ఉత్పత్తుల దిగుబడిని పెంచుకుంటూ వస్తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014-15 ఖరీఫ్ సీజన్ నాటికి ఆహార ధాన్యాల ఉత్పత్తి 44.30లక్షల టన్నులు. ఇది క్రమంగా పెరుగుతూ వచ్చింది. 2024-25 నాటికి ఒక్క మొక్కజొన్న దిగుబడి 34లక్షల 13వేల టన్నులు కాగా, వేరుసెనగ 2లక్షల 29వేల టన్నులకు చేరింది. ఇదే సీజన్‌లో సోయా దిగుబడి 2లక్షల 90వేల టన్నులకు చేరింది. వాతావరణ ప్రతికూలతలు, ఇతర సమస్యలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ దిగుబడులను పెంచుకుంటూ వస్తోంది.

**వ్యవసాయం ప్రధాన ఆర్థిక వ్యవస్థ** : తెలంగాణ రాష్ట్రంలో 55శాతం మందికి పైగా జీవనోపాధి వ్యవసాయం, వ్యవసాయ ఆధార కార్యకలాపాలు. రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఆదాయం పెరుగుదల చాలా కీలకమైన అవసరాలు. ఎందుకంటే వ్యవసాయ, వ్యవసాయేతర కార్మికుల ఉపాధి పెరుగుదల ప్రధానంగా ఆహార ధాన్యాల ఉత్పత్తుల్లో పెరుగుదల, ఆహార, ఆదాయ భద్రత పెంపుపై ఆధారపడి ఉంటుంది. ఈ దిశగా వ్యవసాయం ప్రధాన ఆర్థిక వ్యవస్థగా ఇటీవల కాలంలో తెలంగాణ నిర్మాణాత్మకంగా గణనీయమైన ప్రగతిని సాధించింది. రాష్ట్రంలో ఎక్కువగా వరి, జొన్నలు, కందులు, పెసలు, మొక్కజొన్నలు పండిస్తారు. వీటితో పాటు పత్తి, మిరప, పసుపు కొమ్ములు, వేరుసెనగ, సోయాబీన్, పామాయిల్, కూరగాయలు లాంటివి సాగు చేస్తారు.

**అంతర పంటల సాగు** : తెలంగాణలో బియ్యం సహా ఇతర పంటల దిగుబడి పెరిగినా అంతర పంటల సాగు ఆశించినట్లు లేదని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ అధ్యయనంలో తేలింది. 2023-24 సంవత్సరానికి సంబంధించిన అధ్యయన నివేదికను ఆ శాఖ విడుదల చేసింది. ప్రధాన పంటలపై రైతులకు మక్కువ, మిశ్రమ పంటలపై ఆసక్తి లేకపోవడం, వాటి విషయంలో ప్రభుత్వ పరంగా ఆశించిన ప్రోత్సాహం లేకపోవడం వంటివి దీనికి కారణాలుగా పేర్కొంది. ఈ మేరకు అంతర పంటల సాగులో తెలంగాణ దేశంలో 12వ స్థానంలో నిలిచింది. ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ మొదటి స్థానంలో ఉంది.



**ఇస్కా రాజేష్ బాబు**
**ఇండిపెండెంట్ జర్నలిస్ట్**

# పర్యావరణ శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి భాద్యత

***పీపీపపిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆ సంస్థ కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ పిలుపు. పాల్గొన్న వివిధ ప్రజాసంఘాల నేతలు.***

**జవహర్ నగర్, జూన్,05: (వార్తా ప్రభ)** పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ అనేది సామాజిక భాద్యత గలిగిన ప్రతిఒక్కరిపై ఉన్నదని పిపిఏపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మోత్కూర్ మల్లేష్ జవహర్ నగర్ ప్రజలకు పిలుపునిచ్చారు. 2025, జూన్-5, గురువారం రోజు, పర్యావరణ పరిశుభ్రత, ఆరోగ్య రక్షణ సమితి(పిపిఏపిఎస్) రాష్ట్ర అధ్యక్షులు అయిన గందమల్ల యాదయ్య అధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల బాలాజీనగర్, దళిత సంక్షేమ భవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సభ సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. మనచుట్టూ ఆవరించుకున్న గాలి, నీరు, వెలుతురులను బట్టి ఉన్న వాతవరణాన్నే పర్యావరణం అంటారని గుర్తుచేశారు. పంచ భూతాలు మనిషి మనుగడకు గుండెకాయ లాంటిదని అన్నారు. ప్రక్రుతిలోని సకల జీవరాశుల పరిరక్షణ పర్యావరణంపైననే ఆధారపడి ఉన్నదని వెల్లడించారు. అటుపర్యావరణ సామాజిక వేత్తలు, మరోవైపు ప్రభుత్వాలు పర్యావరణ పట్ల ప్రజలను అనేక రూపాల్లో చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టిన, ప్రజలలో ఎలాంటి మార్పు రాకపోగ, ఎప్పుడో జరిగే ప్రమాదాలకు, నష్టాలకు ఇప్పటి నుండే ఎందుకనేలా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన చెందారు. రాబోయే తరానికి మంచి సమాజంతో పాటు ఆరోగ్యం, శుభ్రత కల్పించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్లాస్టిక్




వాడకాన్ని నివారించి, పర్యావరణ సమతుల్యత పరిరక్షణకు ప్రతినబూనాలని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో క్యాన్సర్ కు దారిచేసే నాటిన జెట్ ప్రో మొక్కలను తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈపై కార్యక్రమంలో బిఎస్పీ బిర్రు యాకస్వామి, మహిళా విభాగం సుప్రియరెడ్డి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, బీసి సామాజిక నేత వడ్డెర నర్సన్న, ముస్లిం వెల్ఫే అసోసియేషన్ కమిటీ, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ ఎం.డి.పాషామియా, బహుజన రక్షణ సమితి విజయ్ శంకర్, ఇప్టూ షేక్ షావలి, సందీప్, జి.దాసు, యాదగిరి, కరణ్ తదితరులు పాల్గొని, స్థానిక జవహర్ నగర్ లోని రాంకీ చెత్త డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్ల వల్ల ప్రజలకు జరుగుతున్న నష్టాలను తెలియజేశారు. క్యాన్సర్, గుండె శ్వాసకోశ వ్యాదులు, రకరకాల చర్మవ్యాదులు, మహిళల గర్భస్రావాలు, పుట్టుకతోనే పిల్లలకు అంగవైకల్యం లాంటి తదితర ఆరోగ్య సమస్యలతపాటు ఇళ్ళ గోడల పగుళ్ళకు కారణమవుతున్న డంపింగ్ యార్డు, పవర్ ప్లాంట్లు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఇలా డిమాండ్ చేస్తూ పోరాడిన ప్రజా సంఘాల నాయకులను, కార్యకర్తలను తప్పుడు కేసులకు గురిచేసి, సంవత్సరాల తరబడి కోర్టు చుట్టు తిప్పితూ మనోవేదనకు గురిచేశారని అన్నారు. ఇందులో కొందరు మరణించారని కూడ పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ పర్యావరణ చట్టాలను కాలరాస్తున్న పాలకుల విధానాలే పర్యావరణానికి పేద్ద ప్రమాదంగా దాపురించాయని ఎత్తిచూపారు. పర్యావరణ పరిరక్షణకు పాటు పడవలసిన కొంతమంది అధికారులు, ప్రభుత్వ పెద్దలు అనుసరించిన అవినీతి, అక్రమాలు పరాకాష్టకుచేరి, నేడు భూమి, నీరు, గాలి కలుషితమై సమాజం మొత్తం అపరిశుభ్రత, ఆనారోగ్యంతో తల్లడిల్లడానికి కారణమైయ్యారని ఎత్తిచూపారు. మరోవైపు మధ్య భారతదదేశంలో అడవిని, అడవిలోని జీవారాశులను, వారి సంప్రదాయాలను, భూమిని, నీటిని పరిరక్షిస్తున్న ఈదేశ పౌరులైన ఆదివాసుల ప్రాణాలను బలిదీసుకుంటున్న భద్రత బలగాల అమానవీయ చర్యలను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన పర్యావరణ చట్టాలను అధికారంలో ఉన్న పాలకులు గుర్తించాలని, చట్టబద్ధంగా ఎన్నికనై ప్రభుత్వాలే ఆరోగ్యం, మంచి ఆహారం, నీరు లాంటి సహజ రాశులను ప్రజలకు అందించి, జీవించే హక్కును పరిరక్షించాలని కోరారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు హితువు చెప్పారు. మరోవైపు స్థానిక జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇళ్ళ నుండి సేకరిస్తున్న చెత్తబండ్ల వారికి ప్రభుత్వ అదికారులే డబ్బులు చెల్లించాలని, ప్రజల నుండి డబ్బులు వసూలు చేసే విధానానికి స్వస్థి పలికి తీరాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను విసిరిపడేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడే సమస్యకు పరిష్కార మార్గం అని తెలియజేశారు.

# విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.850 కోట్లు...నీతి ఆయోగ్ ఆమోదం

● ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ● 4వ డివిజన్‌లో రూ.70 లక్షల వ్యయంతో పలు రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ● శంకుస్థాపన చేసిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ● త్వరలో ఆటోనగర్‌కు నీళ్ళు అందిస్తామన్న ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ పశ్చిమజూన్ 5 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రైల్వే స్టేషన్ ను పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు రూ.850 కోట్లను మంజూరు చేయడానికి నీతిఆయోగ్ ఆమోదం తెలిపింది. మూడు సంవత్సరాల్లో రైల్వేస్టేషన్‌ను పూర్తి స్థాయిలో ఆధునీకరణ పద్దతిలో అభివృద్ధి చేస్తామని, వచ్చే నెలలోనే రైల్వే స్టేషన్ అభివృద్ధికి టెండర్లు పిలుస్తారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని సుమారు రూ.70 లక్షల అంచానా వ్యయంతో చేపట్టిన వివిధ రోడ్ల నిర్మాణ పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని కాలనీలను అభివృద్ధి చేయడం చాలా ఆనందంగా వుందన్నారు. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్ లో జరగబోయే ఆధునీకరణ పనులు గురించి వివరించారు. నీతిఆయోగ్ నుంచి నిధులు రాబట్టేందుకు విశేష కృషి



చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో నడుస్తూ ప్రతినిత్యం ప్రజల చెంతనే వుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రజాసేవ చేయటంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌ను తాను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళుతున్నానని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మట్లాడుతూ విజయవాడ అంటే రాష్ట్ర రాజధాని నగరం అని అన్నారు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి రూ.850 కోట్లు మంజూరు చేయించడం అంటే ఎంపీ కేశినేని శివనాథ్‌ను అభినందించాల్సిన విషయన్నారు. ఆటోనగర్‌కు నీళ్ళు ఇచ్చేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని త్వరలోనే ఆటోనగర్ వాసులు శుభవార్తను వింటారని చెప్పారు. మంచినీటి ధార మాదిరిగా విజయవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిధులను విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి డీపీఆర్ రూపోందించి ఇస్తే ఎన్ని వేల కోట్ల రూపాయలు అయినా మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాయంలో విజయవాడ నగరంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి తమకు సమయం లేనంత సంఖ్యలో కూటమి ప్రభుత్వ హాయంలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హాయంలో విజయవాడ నగర అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని చెప్పారు. విజయవాడ నగర అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేస్తున్నానని అసెంబ్లీలో జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన చేశారే కాని ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదన్నారు. విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇప్పటికే అధిక సంఖ్యలో నిధులు మంజూరు చేశారని, మరిన్ని నిధులను మంజూరు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. విజయవాడ నగరంలో అన్ని సమస్యలను పరిష్కరించి,ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి విజయవాడ నగరం రుణాన్ని తాము తీర్చుకుంటామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు,, కార్పొరేటర్ మమ్మనేని ప్రసాద్,4వ డివిజన్ ప్రెసిడెంట్ గొల్లపూడి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు యేర్నేని వేదవ్యాస్,కోడూరు ఆంజనేయవాసు, చినుముల సురేష్, వెంకటేశ్వరరావు, బొప్పన రామమోహన్‌రావు, సజ్జ బాబూరావు, మండవ వెంకటేశ్వరరావు, అనంత పద్మనాభ మూర్తి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షితం ఎమ్మెల్యే కామినేని.

***తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.***



**కైకలూరు జూన్ 5 (వార్తా ప్రభ)** ఈరోజు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు కైకలూరు మండలం,కైకలూరు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ముందుగా అందరికి పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి పర్యావరణం లో మొక్కలు, వృక్షాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. అందుకే వృక్షో రక్షతి రక్షితః అన్నారు.మన పెద్దలు దాన్ని ఆసరాగా తీసుకుని ఈరోజు మన కేంద్ర ప్రభుత్వం మొక్క నాటితే సరిపోదు దాని ఎదుగుదలకు తోడ్పడాలని అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని ఎంచుకున్నారు. కావున పర్యావరణాన్ని కాపాడుకుందాం ఆరోగ్యవంతంగా జీవిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే చక్రబంధంలో ఉన్న సమస్యకు త్వరలో విముక్తి - మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

***గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణం కోసం రైల్వే ఇంజనీరింగ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్, విద్యుత్ జలమండలి, ఆర్టికల్చర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు ఇంజనీర్, అధికారులతో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలన***



**మల్కాజిగిరి :జూన్ 5 :(వార్తాప్రభ ప్రతినిధి)** గౌతమ్ నగర్ ప్రజలకు రైల్వే చక్రబంధం నుండి విముక్తి కలిగించడానికి గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం రైల్వే, జిహెచ్ఎంసి, జలమండలి, విద్యుత్, ఆర్టికల్చర్, ప్రాజెక్టు ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు గౌతమ్ నగర్ ఆర్ యు బి నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. అధికారులు సమన్వయం చేసుకొని త్వరలో ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. దశాబ్ద కాలంగా నెలకొన్న రైల్వే గేట్ సమస్య నుంచి త్వరలో ప్రజలు విముక్తి చెందుతారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ రవి ప్రకాష్,జలమండలి జిఎం సునీల్ కుమార్, ఏ ఈ నవీన్, జిహెచ్ఎంసి డి ఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, టౌన్ ప్లానింగ్ టి పిఎస్ సంగీత, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ డి ఈ సుదర్శన్, ఎలక్ట్రికల్ లైన్మెన్ రమేష్, కన్స్ట్రక్షన్ డి ఈ బాగయ్య, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ బి ఆర్ ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్, జెఏసి వెంకన్న , మురుగేష్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అంటే ప్రకృతిని, సహజ వనరులను కాపాడటమే.

***కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు అధికారులతో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే గాంధీ***



**శేరిలింగంపల్లి,జూన్ 5 (వార్తాప్రభ)**:ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ గోల్డెన్ తులిప్ కాలనీలో జీహెచ్ఎంసీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిఏసీ చైర్మన్, శాసనసభ్యులు అరేకపూడి గాంధీ,జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వి.ప్రశాంతి,అధికారులు ,సిబ్బంది, కాలనీవాసులతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ పరిసరాలలో, కాలనీ పార్కు పరిసరాలలో పలు రకాల మొక్కలు నాటటం జరిగింది. అనంతరం కాలనీవాసులచే,ప్రజలచే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అంటే ప్రకృతిని,సహజ వనరులను రక్షించడం,కాలుష్యాన్ని నివారించడం,జీవవైవిధ్యం,పర్యావరణ సమతుల్యతను కాపాడటమని అన్నారు. భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని సజీవంగా ఉంచటం చాలా అవసరమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ విధిగా తెలుసుకోవాలన్నారు. పర్యావరణం లేకుండా,జీవరాశుల మనుగడ సాధ్యం కాదని అన్నారు. గాలి,నీరు, భూమి, చెట్లు,జంతువులు - ఇవన్నీ పర్యావరణంలో భాగం మరియు జీవరాశుల మనుగడకు అవసరం అని అన్నారు. పర్యావరణం కాలుష్యం లేకుండా,నీరు,గాలి పరిశుద్ధంగా ఉంటే,అందరమూ కూడా ఆరోగ్యంగా జీవిస్తామన్నారు. సహజ వనరులను అతిగా వినియోగించకుండా,వాటిని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తులో కూడా వాటిని ఉపయోగించగలమన్నారు. మనం పర్యావరణాన్ని పరిరక్షిస్తే, భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యకరమైన మరియు సుఖకరమైన జీవితం కొనసాగిస్తారని అన్నారు. గాలి, నీరు,భూమి కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చెట్లను నాటడం ద్వారా,గాలిని శుభ్రపరచడం,నీటిని నిల్వ చేయడం వంటి చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జీహెచ్ఎంసీ డిప్యూటీ కమీషనర్ వి.ప్రశాంతి, ఏఎంహెచ్వో శ్రీకాంత్ రెడ్డి,స్వచ్ భారత్ మిషన్ డైరెక్టర్ యశస్వి,శానిటేషన్ సూపర్వైజర్స్ కిరణ్ కుమార్ రెడ్డి,కిష్టయ్య, కృష్ణ,యస్ఎఫ్ఏ అచ్యుత్,వేణు, గోల్డెన్ తులిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి,సెక్రటరీ ఎస్వియన్ రాజు,లక్ష్మణ్, కచ్చావా దీపక్,రమణ,శ్రీకాంత్, విజయ్ శర్మ,అరవింద్ ,షాబుద్దీన్,సంజీవ కుమార్, అశోక్ కుమార్,పద్మనాభం,విరంచి వర్మ,హేమంత్ శర్మ, దయానిధి,కృపాకర్,మహేష్ కుమార్,సత్యనారాయణ, వెంకట్రావు,తిలక్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

